

A saint enriches you; inspires you,
educates you and enlightens you.
He does all this with the help of
her holy hand maiden - LOVE.

SRI PATNAM SWAMI GOUD

In the service of Gurudev
SRI PATNAM SWAMI GOUD'S FAMILY

Sri P. Satyanarayana Goud
Sri Narayana Rao Goud
Sri Jaya Prakash Goud
Sri Prabhakar Goud
Sri Parameswar Goud
Sri Maheswar Goud
Sri Gyaneswar Goud
Sri Ramu Goud
Smt. B.Maha Lakshmi
Smt. N.Vijaya Lakshmi
Sri N.Sudarsan Goud



స్వర్ణోత్సవ చంద్రిక

జ్ఞానప్రభా, అధ్యాత్మవిద్యా వాచస్పతి, సర్వసంపూర్ణ

శ్రీ శ్రీ శ్రీ స్వామి సుందర చైతన్యానందుల వారి

50 వ జన్మదినోత్సవము.

134 వ జ్ఞానయజ్ఞ మహోత్సవ.

హైదరాబాద్ - సుందర చైతన్యాశ్రమ ప్రారంభోత్సవ

ప్రత్యేక సంచిక.

ఎందరో మహానుభావులు
అందరికీ వందనములు

- శ్రీ త్యాగరాజు

భగవాన్ మురళీకృష్ణ

సుందర చైతన్యాశ్రమం



జ్ఞానబ్రహ్మ
స్వామి సుందర చైతన్యానంద



ॐ

Sri Swami Sundara Chaitanyanandaji Maharaj,

Sundara Chaitanya Ashram

Dundigal Road, **Hyderabad.**

Radiant Divinity!

My dear Swamijee,

Jai Sri Krishna.

Loving greetings and pranams.

Your goodself completes 50 years of your noble, holy life of Bhagawat Bhakti and "Prachara" of Krishna prema and Sri Krishna nama. You are spreading the glory of God and the message of spiritual life where ever you go, far and wide to the people in hundreds and thousands. Great is the good you are engaged in doing. I wish and pray that the Almighty Lord may bless you to carry onward this sacred mission many, many more years to come. Long may you live to celebrate your Diamond jubilee 60th birth anniversary (Vajrotsavam) and your 75th Amrita Mahotsavam also! This is the wish and prayer at the divine feet of Guru and Govinda, of this servant of Gurudev Sivananda.

Yours,

Swami Chidananda

Wishes & Blessings

Pages from Sages

Swami Sundara Chaitanyananda is an apostle of purity, unity and Divinity. He is one of our spiritual luminaries. He is awakening people to self-knowledge and peace. He has done excellent service to Sanatana Dharma.

Swamiji is a fervent devotee of Lord Krishna. I shall be one of you to make the Ashram a universal centre of Krishna consciousness. Shudha and Sundara shall be one in Krishna consciousness.

Swami Shudhananda Bharati

Swami Sundara Chaitanyananda has got scholarship, spiritual life, musical gift, tremendous energy, highly educated both in modern education as well as in Sanskrit. He has utilised all his energy to spread Sanatana Dharma in our state.

Swami Ranganadhananda.



I am extremely glad to know through you the wonderful work that Swami Sundara Chaitanyananda is accomplishing in Andhra Pradesh.

The work done by Swami Sundara Chaitanyananda thrills me to no end. This is exactly what is to be done if they must organise a successful and silent campaign for our cultural revival through Vedanta study.

My prayers for his long and dynamic activity.

Swami Chinmayananda



రావలసింది జ్ఞానం. పోవలసింది అజ్ఞానం. సద్బుద్ధి రావాలి. సన్మార్గం తెలియాలి. అదే సత్సంగము. మా పీఠము తరపున వారికి "సత్సంగ ప్రచారమణి" అనే బిరుదును ప్రసాదించాము. వారి స్వర్ణోత్సవమునకు సంతసిస్తూ సువర్ణ కంకణము నిచ్చి ఆశీర్వదించు చున్నాము.

శ్రీ శంకరాచార్య స్వామి ఏ ధర్మం కొరకు పాటుపడ్డారో మా పని కూడా అదే. సుందర చైతన్యానంద స్వామి కూడా రాత్రింబవళ్ళు ఆ ధర్మం కొరకే శ్రమిస్తు న్నారు. శంకర సిద్ధాంతాన్ని, వేదాంత వైభవాన్ని వినిపించేందుకు కంకణం కట్టుకున్నారు.

జై జై శంకర హర హర శంకర

స్వామి జయేంద్ర సరస్వతి.



May Sundara Chaitanya Swami live long! And long may he live in good health, still active in this wonderful Dharma prachara karya, Jana Jagriti Karya and bringing the precious gems of Wisdom from various sources of Vedanta, puranas, Ramayana, Bhagavata and giving it to everyone in his own inimitable, unique style which is a combination of so many divine gifts and talents.

God has given him the facility and facile ability to put his words in black and white.

Saraswati Kataksham is upon him

Swami Chidananda

'Blessed is the family, blessed are the parents, Blessed is the land that gives birth to saintly people'

This is the great utterance of our shastras. Mother India continuously gives birth to great masters and saints. We are very happy to see some of them living in our times. One of them is our beloved Swami Sundara Chaitanyanandaji Maharaj.

Young and dedicated, versatile and well-read in our holy scriptures of the sanatana Dharma Swami Sundara Chaitanyanandaji is attracting millions of devotees throughout Andhra Pradesh turning them towards God.

Endowed with a rich sonorous voice Sri Sundara Swamy sings soulfully the devotional songs that fills the heart with devotion.

May Lord pandurranga and Devi Rukmini shower their supreme blessings on him to inspire our people towards national integration and spiritual harmony.

Sant Keshava Das

హారతి



అఖిలాంధ్ర దేశం లోని ఆస్తిక ప్రజానీకపు "ఆస్తి" శ్రీ స్వామి సుందర చైతన్యానందులవారు.

తెలుగువారి కొండంత వెలుగు శ్రీ సుందర చైతన్య స్వామి. తెలుగు తనపు తియ్యని పలుకుల చినుకు శ్రీ సుందర చైతన్య స్వామి. తెనుగువారి ఎద,విరబూచిన ఆధ్యాత్మిక చైతన్య ప్రతిరూపం శ్రీ సుందర చైతన్య స్వామి. ఈనాడు రాష్ట్రమంతా సుందర చైతన్య ప్రభంజనమే. వాడవాడలా వినిపిస్తున్నది శ్రీ సుందర చైతన్య ముగ్ధ మధుర కంఠస్వరమే. చరిత్రలో ఇదొక స్వర్ణయుగం. శ్రీ స్వామివారి స్వర్ణోత్సవ శుభసమయం. ఆధ్యాత్మిక వైభవ మహోత్సవం. వేదాంత విద్యా సమారాధనోత్సవం. భక్తజన భాగ్యోత్సవం.

మూడు దశాబ్దాలుగ దేశమంత విస్తృతంగా పర్యటించి, ప్రవచన పరంపరలతో ప్రజానీకాన్ని పరవశింపచేసి, విశిష్టమైన రచనలతో సాహిత్య లక్ష్మిని అర్పించి, సుందర సత్సంగములను స్థాపించి, జ్ఞానయజ్ఞ మహా క్రతువులను వైభవోపేతముగ నిర్వహించి, ధవళేశ్వరము, భాగ్య నగరములలో సుందర చైతన్యాశ్రమములను స్థాపించి, వేలాది భక్తజనుల హృదయ మందిరాలలో కొలువుండి, తన సర్వ సమస్తాన్ని సమాజ కళ్యాణానికై సమర్పించిన త్యాగధనులు గురుదేవులైన శ్రీ సుందర చైతన్య స్వామి. శ్రీవారి స్వర్ణోత్సవ సంబరాలు, భాగ్యనగరంలో నిర్వహింపబడటం, సుందర చైతన్యాశ్రమ ప్రారంభ మహోత్సవం, స్వర్ణోత్సవ జ్ఞానయజ్ఞ నిర్వహణ- ఇవన్నీ మరువలేని, మరపురాని, మధుర ఘట్టాలు.

ఈ తీపి గుర్తులను కలకాలం మననం చేసుకొంటూ, శ్రీ స్వామివారి విశేష శేముషీ గరిమను ప్రస్తుతిస్తూ, శ్రీ చరణుల ఆధ్యాత్మిక సేవాపరాయణతకు నీరాజనా లర్పిస్తూ, అక్షరార్చనగ ఒక విశిష్ట సంచికను సమర్పిద్దామనే తలంపు ప్రతిరూపమే, ఈ సర్వాంగ సుందరమైన **"స్వర్ణోత్సవ చంద్రిక"**.

శ్రీ మురళీ కృష్ణాలయ కుంభాభిషేకం, విశ్వశాంతి హోమం, సంత్ సమ్మేళనం, 134వ స్వర్ణోత్సవ జ్ఞాన యజ్ఞం, ఇన్ని కార్యక్రమాల నిర్వహణకు పుష్టిని, ఆర్థిక పరిపుష్టిని, కలుగ చేయటానికి ఈ విశిష్ట సంచికా ప్రచురణ రూపకల్పనచేయబడింది. మా సంకల్పం సఫలమైంది. ఎందరో మా వెన్నుతట్టి, సహకరించి భాగ్యవంతులైనారు. సౌభాగ్య సంపన్నులైనారు. ఆ వదాన్యులందరూ, శ్రీ మురళీకృష్ణ "స్వామి" అనుగ్రహ పాత్రులైనారు. వారందరికీ అభినందనలు.



సహృదయులైన మీరు, లక్ష్మీప్రసన్నంగా మీ సహకారాన్ని పవిత్ర నైవేద్యంగా సమర్పించారు. మీ నైవేద్యాన్ని పరమాత్మకు సమర్పించి, సర్వ విషయ సుశోభితమై, హృదయాహ్లాదజనకమై, బహువర్ణచిత్ర సమేతమై, భక్తజన మనోరంజకమై, శారదాకటాక్షంతో ఈ స్వర్ణోత్సవ చంద్రిక, ప్రసాద రూపంలో వితరణ చేస్తున్నందుకు ఎంతో తృప్తిని పొందుచున్నాము.

ఈ సంచికను వెలువరించటానికి దయతో అంగీకరించి, మమ్ముల నాశీర్వదించిన చల్లని చూపుల స్వామి శ్రీ సుందర చైతన్యానందుల వారి పాదపద్మములకు ప్రణమిల్లుతూ ....

ఇట్లు

స్వర్ణోత్సవ సావనీరు కమిటి

అభినందన మందారమాల

-శతావధాని
శ్రీ మాడుగుల నాగఫణి శర్మ

సీ. వాసుదేవుని కథా భజనలో వినదించు
సహరహంబే స్వామి హస్తయుగళి
మురమథనసుందరాకృతి మూర్తిలోన లయించు
నిరతమ్ము ఏ స్వామి నేత్రయుగళి
శంఖి! చక్రీ! ముకుంద! శబ్దవాక్యార్థమును
సతతమ్ము ఏ స్వామి శ్రవణయుగళి
గోవింద, గోపాల గుణకీర్తనములో న
కుందనమౌ ఏ స్వామి కంఠ రవళి

లక్ష్మీరమాస్వామి మనస్వామి అమృత గళుండు
సుందరానంద చైతన్య సుందరుండు
మధుర మధురాపతి హృదయ మందిరుండు
మనదు మదిలో కొలువున్న 'మన' గురుండు

సీ. శాస్త్రాలు చెప్పినా భాషా విశేషాంశ
బహు పురాణగ్రంథ పఠనమిల్లు
అఖిలమ్ము చెప్పినా కమనీయ కల్పనన్
పుక్కిట పట్టితే పుట్టినిల్లు
వేదాంత మర్మముల్ విప్పి విడల్చినా
ఉపనిషత్తులు వేల - ఊహలిల్లు
గణమెత్తి పాడినా గమక సంగతులతో
స్వర సప్తకము ఇల్లు - వారిజిల్లు

లక్ష - లక్షల జనముతో లక్షణముల
వెతికి ఉంచియుండు వేదాల్ని మనసువేది
గడప గడపను కదిలించి కడపలోన
గుండె గుండెను కరిగించి పండిపేసి

తరతరాల అమృతేమో రసధారల్లోలు గుండెలేడు - సన్
ముదుకాల నోరులేదు కథనోత్సవం-చిదమృతాక్షరాంలతో

తడియని వాడులేడు కృతప్రతిభాకృతి వేణులోల! మా
కడప చరిత్రయే తిరిగ గన్యము - ధన్యము ధన్యమయ్యెడిన్
ఇంత సుఖమ్ముగా నొలిచి యిట్లు వచించుట కెట్టులౌనను-వే
వేదాంతమటన్న కష్టమని - అర్థముకానిదియే యదంచు మే
మింతకు ముందునెంచితిని యిప్పుడు మీరలు కావరించు - మా
కింతగ విప్పిచెప్పితిరి యింపుగ సొంపుగ కందళింపగాన్

గురువై, బంధువవై, గుణప్రకరమై గూఢార్థ సంవేదివై
పరమై, దైవమవై నగప్రణవమై వాత్సల్యమై, లక్ష్యమై
గురుదేవా భవదీయ పాదయుగళీ కోశంబు వింపారె, సుం
దర చైతన్య! నమస్సులివ్వె గొనుమా దైవాకృతి స్వీకృతిన్!

ఇప్పటికిది చాలదు మనీ
ఎప్పటికిక మీదు రాక ఈ కడప కటం
చప్పడె మనమన చెప్పదు
చెప్పక మొదలయ్యె నేమి చెప్పదు మనమా!

ఎన్నిక చెంచితన్ మురల సీతో ఉచింపగనున్నయట్లు - నీ
యున్నవ గొంతులో నంగతలాడెడు గుండియు, గంటల్ గొట్టగా
సన్నని శబ్దధార చెవి చాటున మూగిసలాడినట్లుగా
వెన్నని సత్యమా శ్రవణ విభ్రమమో! అది మీదు ప్రజ్ఞయో!

పద్దెనిమిది రోజులు నీ
పద్ధతిలో నడిచె మీప్రవచనము - సర్వా
పద్ధరము గాగ భక్త స
ముద్ధరణము గాగ - సముద్ధితోత్సాహముతోన్

జయతు జయతు చైతన్య, జయతానదభాగ్విలాస మూర్తిన్య!
జయతు జయతు భవలోక ప్రభురథ జయతాత్ సదాధన్య!



ఏకాంతం

- శ్రీ స్వామి సుందర చైతన్యానంద

ఎందరున్నా, అందరున్నా, ఎవరైనా నిజానికి ఎవరికి వారే.

అందరూ ఏకాకులే. అందరిదీ ఏకాంతమే.

ఏకాకులైనా, ఏ కాకులైనా ఏకాకులు తప్పడం లేదు. ఛిద్రాలు తొలగడం లేదు. క్షుద్రాలు కరగడం లేదు. భద్రాలు వెలగడం లేదు.

ఈ ప్రపంచంలో ఎవరైనా బాటసారే.

ఈ జగతి ఎవరికైనా ఎండమావే.

ఆశలన్నీ అడియాసలే. విలాసాలన్నీ విషాదాలే.

యమునాతీరం ఎక్కడో తెలియదు. ఎవరికి వారే ఇక్కడ అని అందరికీ తెలుసు.

ఇల్లుండగా ఎంత ఏరు పారి ఏమిలాభం? వెళ్ళిపోయే బంధాలను ఎంతగా పురిపెట్టినా ఏమి ప్రయోజనం? మళ్ళీ మళ్ళీ నింపడం కన్నా చిల్లి ఎక్కడుందో వెతుకు. పీల్చి కారిపోకుండా చూసుకో.

ఇది గాలిబ్రతుకు

వీచే గాలి మేఘాన్ని దూరంగా తరలిస్తుంది. పీల్చేగాలి ఒకనాడు ప్రాణాన్ని బయటకు తరిమేస్తుంది.

శ్వాసలను మనం వదిలేస్తుంటే, ప్రాణాలు మనల్ని వదిలిపోతున్నాయి. దానితో పాటు మనసు పరిగెత్తోంది. బ్రతుకు కరిగిపోతోంది. శ్వాసలు అమృతాలు కావాలి. ప్రతి శ్వాసకు మనం ప్రాణం పోయాలి. మన ప్రాణనాథుడైన శ్రీకృష్ణదేవుని నామస్మరణతో శ్వాసలు అమృతమయం అవుతాయి. బ్రతుకు పండితే పోదు. భగవంతుడు జారిపోకుండా చూసుకోవాలి.

సమస్తం అన్నమయం

ఉదయాస్తమయాలు సూర్యచంద్రులకే తప్పడం లేదు.

ఉదయించిన మనం అస్తమించకుండా ఉండగలమా?

దీపం వెలుగుతూ ఉంటే తైలం తరుగుతూ ఉంటుంది. దీపశిఖ ఒరుగుతూ ఉంటుంది.

తరిగిపోయే తైలం ఒక దశలో దీపాన్ని చీకటిలోకి తోసేస్తుంది. తరిగే కొద్దీ తైలాన్ని నింపుకుంటూ పోతే దీపం ఆరదు. చీకటి చేరదు.

ఆలోచనలు, యోచనలు, అలజడులు అంతరంగ దీపాన్ని ప్రాణదీపాన్ని అల్లలాడిస్తాయి. కొడిగట్టిస్తాయి. కాడిగట్టినట్లు లడీ లడీ బ్రతుకు బండిని వల్లకాటికి ఈడుస్తాయి.

ఆలోచనల్ని అమృతమయం చేసుకోవాలి. యోచనలన్నీ అర్చనలు కావాలి. అలజడులు అదృశ్యమై ఆరాధనలు శోభించాలి. భగవన్నామమే దానికి తరుగని తైలం. భగవత్స్మరణమే దానికి ఏకైక మార్గము.

ఇదం మాయామయం

దేహాలు శ్మశాన దిక్కుగా నడుస్తున్నా సందేహాలు మనసును దూరం కావడం లేదు. మనసొక మాయావర్తకి. మనో నర్తకి నృత్యభంగిమల ప్రదర్శనలో కదిలాడే ఛాయలే సందేహాలు. సంశయాలు. సంకల్పాల సంతర్పణలు.

ఈ ప్రపంచంలో మనం బ్రతుకుతున్నాం. ఇక్కడ అంతా మనది కాదు. అంతా మనకు లేదు.

ఇక్కడ మనకు నచ్చేది మనం. నచ్చనిది మనం.

నచ్చేది రాగం. నచ్చనిది ద్వేషం.

రాగమున్న చోటికి పరుగులు తీస్తాం.

ద్వేషమున్న చోటినుండి దౌడు తీస్తాం.

రాగద్వేషాలను విడిచిపెడితే పరుగులు తీయనవసరం లేదు. ఎక్కడ కాలు పెట్టినా క్రింద పువ్వులే ఉంటాయి. ప్రపంచం నేడున్న దాని కన్నా నాలుగురెట్లు విశాలమవుతుంది.

(శ్రీపాదస్మృతం వివిధ)

నిరాశాగానాలు

ఏవో లేవని దుఃఖిస్తాం. అవి మనకు అవసరాలు కావని, కనుకనే అవి అందడం లేదని గుర్తించం.

ఆశల చిగుళ్ళు తొడిగించుకుంటూ ఉంటే దుఃఖాలు రాకుండా ఉంటాయా?

ఇదంతా పరమాత్మ కృప.

అందవలసిందంతా నీకు అందింది. అందుతూ ఉంది. అందబోతోంది.

ఇక్కడ మినహాయింపులుండవు. స్వార్థపాలవులు ఉండవు.

అందిన దానిని అర్థం చేసుకోలేక అనహ్యించుకొంటూ,

అందనిదానికి అనాహ్యంగా అర్రులు చాస్తుపోతే,

బ్రతుకంతా వింతే నిలిచిపోతుంది.

సమజీవనమే సమాచారం

మాటే రానప్పుడు పాట ఎలా వస్తుంది? ఆచారమే లేనప్పుడు ప్రచార మెలా సాగుతుంది? "బుద్ధి" ముంగిటికి "మనసు" వెంటపెళ్దాం.

ఒకరు చెప్పింది మరొకరు చేయునని చెప్పుకుంటే ఇక అక్కడ మిగిలేది దాంపత్యం కాదు. దహనం.

మనం చేసే ప్రతికర్మ ప్రేమకు వ్యక్త స్వరూపం కావాలి.

జ్ఞానానికి ప్రతిరూపంగా మిగలాలి.

ఇంతవరకు ఈ ప్రపంచంలో ఎవరు ఏది సాధించినా ప్రేమతోనే సాధించారు.

పరమాత్మ మనల్ని సేవకులుగా సృష్టించలేదు.

మనమే ఆ మహాత్ముని మన ప్రభువుగా ఎన్నుకున్నాం.

అన్ని రూపాలు ఆయనవే. అన్ని కర్మలు ఆయన కొరకే. ఏది చూచినా, ఏది విన్నా, ఏది తిన్నా, ఏది ఆఘ్రాణించినా, ఏది స్పృశించినా ఆ పరమాత్మ అవ్యక్త చైతన్యమే మనకు స్ఫురించాలి.

"నేను" నశిస్తే, "తాను" మిగులుతుంది. వెలుగుతుంది.

ఇదే కర్మయోగం... కర్మలలో యోగం. ధర్మాని ఆచారం. ఆచార్య అందించిన సమాచారం. సమజీవన సదాచారం.

విశాలమైన ప్రదేశంలోనే వాసుదేవుడు క్రీడిస్తాడు. మన మనసును విశాలంగా మార్చుకొన్నప్పుడే ఆయన పాదాలు మనలో సుందరంగా కదులుతాయి.

అదే నీవు

మేడలో పెద్దమెల్లాన్ని పెట్టుకొని నిద్రించినవాడు స్వప్నంలో దాన్ని పెతుక్కొంటున్నాడు. ఆకలితో అలమటిస్తున్నాడు. మరి, అతడు మేల్కొంటేనే కదా? దీనికి మార్గమేమిటి? మేలుకోవటమే. మేలు తెలిసేది అప్పుడే.

ఏకాంతంలో వెలిగేవాడు ఏకాంతరాముడు.

అతడు ఒంటరివాడు. కనుక అతని వద్దకు మనమే ఒంటరి ప్రయాణమే.

ఏది వెలిగినా, దాని వెనుక వెలుగురు తానే. ఇది "అరచేతిలో ఉసిరికం" వంటి సత్యము. అందరికీ అవగతం కావలసిన నిత్య సత్యము.

"ఇది నా అరచేయి" అనుకొంటూ, "ప్రభాతే కరదర్శనం" అని పలుకుతూ ఉదయాన్నే అరచేతిని దర్శించుకుంటాం.

అరచేతిని చూస్తున్నప్పుడే, ఆ చేతిని మనకు చూపే వెలుతురు కూడా అక్కడ ఉంది అనే సత్యాన్ని మరువలేము. వెలుగు లేకుంటే చేయిని చూడగలమా?

కానీ, కాంతి చేతిని చూపెడుతున్న సమయంలో చేతిని క్రిందికి దించేశామనుకోండి. అప్పుడు కాంతి కూడా దూరమౌతుందా? ఆలోచించండి.

వెలుగు ఎప్పుడూ ఉంది. వెలిగించబడింది దూరమైనంత మాత్రాన వెలుగు దూరం కాలేదు. ఆ వెలుగే నీవు.

వెలిగేవి - వెలుగు

వెలిగే వాటికి వెలుగుకు తేడా ఏమిటో నీకు అర్థం కావాలి. అంతవరకు బ్రతుకులో వెలుగు రూపంలో చీకటి మిగులుతుంది.

ఈ రెండిటి మధ్య తేడాను గుర్తించలేనివే నిజమైన బాధలు. బోధలు చేసే పనివే బాధలు కూడా చేస్తాయి. బాధ ఏదో కాదు. బ్రతుకును భవ్యంగా మార్చుకోమని పరమాత్మ పంపిన బోధయే బాధ.

వెలిగేవాటిని విస్మరిస్తే నీవే వెలుగై నిలుస్తావు.

అది జాగ్రదవస్థ నుండి నిద్రలోకి సాగటం వంటిది.

జడం నుండి చైతన్యానికి ప్రాకటం లాంటిది.

నేత్రాలు మూసి పడుకున్న నిన్ను నిద్ర తన ఒడిలోకి తీసుకొనువట్లు, అంతర్ముఖుడవై ధ్యానంలో నిలచిన నిన్ను పరమాత్మ తనలోకి తీసుకుంటాడు.

ఆచార్యుని ఆదర్శం

చెప్పింది అర్థం కానప్పుడు చేసి చూపటమే సముచితం.

గురువులు చేసి చూడమంటారు. అలా కానప్పుడు, చేసి చూపిస్తారు.

అలా చేయుటానికి

వారు చరించ నవసరం లేదు. చలించ నవసరం లేదు (చరిస్తే తప్పుతారు)

సూర్యుడు, చంద్రుడు, తారకలు మన జీవనానికి ఎంతో ఉపకరిస్తున్నాయి. ఉన్నచోటనే ఉండి మన ఉనికికి ఉపకరించడమే వాటి గొప్పతనం.

ఊరేగడం చేయడం వెనుక వైభవం ఉనికి లోనే ఉంది.

ఏమీ చేయక పోయినా అంతా చేయడమే అవుతోంది. లేకుంటే.

ఆత్మ సంస్థం మనః కృత్వా న కించి దపి చింతయేత్

"మనస్సును ఆత్మయందు నిలిపి ఏ కొంచెమైనను చేయకుండా ఉండిపో" అని గీతాచార్యుడు ఎందుకు చెబుతాడు?

అలా వెలిగిన అమర దీపాలే మహాత్ములు, గురువులు.

ఇదిగో రామకృష్ణ క్షేత్రం

అదిగో రమణ వనక్షేత్రం

అవ్వే శంకర దీపాలే. శివశంకర రూపాలే.

మరి నేను

మాధవ చైతన్యంలో మధుమాసాన్ని.

సుందర చైతన్యంగా నవావాసాన్ని.

ఇది నిజం. ఇదే నా నైజం.

నేను గురువును కాను. గురువులు నడిచే వాళ్ళ.

నేను ఆచార్యుణ్ణి కాను. ఆచారాన్ని సృష్టించేవాణ్ణి.

నాకొక విశాలమైన సంపద.

నాదొక విచిత్రమైన అంగడి.

కృతజ్ఞతతో మీరు స్పందిస్తున్నారు. ప్రతిస్పందించలేని అశక్తతలో నేను సాక్షినై వీక్షిస్తున్నాను.

"సంతకెళ్ళాలి. పూలు అమ్ముకోవాలి. ధనం గడించాలి. ఆకలి తీర్చుకోవాలి" అని ఒక తోటమాలి పూలబుట్టను తలపై పెట్టుకొని ఒక వీధి గుండా వెళ్తూ వుంటే, ఆ వీధిలోని వారికి పూలవాసన రావచ్చు. సంతసించిన ఆ జనం "థాంక్స్" అని స్పందిస్తే తోటమాలి ఎలా ప్రతిస్పందించాలి?

"అయ్యా! పుష్పాలను అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని నేను సంత కెళ్తున్నానే గాని మీకు సువాసనను అందించాలని నేను ప్రయత్నించ లేదు. నేను పోతూ ఉంటే, సారభ్యాన్ని మీరు ఆఘ్రాణించారు. ఇక్కడ నా త్యాగమేమీ లేదు. నేను ప్రతిస్పందించలేకున్నాను" అంటాడు తోటమాలి.

నేనూ అదే అంటున్నాను. నా ముక్తికొరకు నేను నడిచే దారుల్లో నాకు తోడైన మీకు నానుండి ఏదో దొరికి ఉండవచ్చు. అదంతా మీ కొరకు నేను చేసింది కాదు. నా కొరకు నేను చేసుకున్నదే. మీ కృతజ్ఞతలతో నా గమనాన్ని ఆపకండి.

నన్ను సాగనివ్వండి; అని అంటున్నాను. మకరందాన్ని భృంగాలకు అందించాలని పద్మము వికసించుటలేదు. కనుక తుమ్మెదలు "థ్యాంక్స్" చెప్పని స్పందిస్తే పద్మము ప్రతిస్పందించదు. కమలము ప్రతిస్పందిస్తే తుమ్మెదలతో కాదు. తన బంధువుతో. తన ఆప్తునితో.

కమల బాంధవునితో. కమలాప్తునితో.

"నీ కిరణ ప్రసార ప్రసాదమే నాకు ముక్తిని ప్రసాదించింది. నీవు తలుపు తీయబట్టే తుమ్మెదల తలపులు నెరవాయి" అని నింగిని చూసి వంగి నమస్కరిస్తుంది కమలం. దయాసాగరుడైన పరమాత్మ కృపావీక్షణ కిరణాలను తలుచుకుంటూ, తలపోసుకుంటూ, తల వంచుకుంటూ, **"తండ్రీ తవ దాసోహం"** అని నేను జరు వరి చేస్తున్నాను.

ఇది ఒంటరి వాని వద్దకు నా ఒంటరి ప్రయాణం.

రాళ్ళు విసిరిన వారిని విమర్శించే దుండను.

పూలు చల్లేవారిని పరామర్శించే దుండను.

వాళ్ళే నేను నన్ను చేరే ప్రయత్నంగాని ప్రయాణంలో అందరికే నా ప్రణామాలు. యూక్లైరాటీ ఏగుతున్న దశలో చుట్టూ అందిస్తున్న ప్రమాణాలు.

నమస్తే సమస్త ప్రపంచ ప్రలోగ ప్రమాణ ప్రవీణ ... నమస్తే...

నేను విరామమెరుగని, నమ్ముకున్న వాళ్ళే, తెడ్డు వేసుకొంటూ నావను నడుపుకు పోయే నావికుణ్ణే కాని. ఎవరు ఎక్కుతున్నారు? ఎవరు దిగుతున్నారు? అని పట్టించుకొనే 'సంచారి' ని కాను.

ముందు చూపుతో బండిని నడుపుకు పోయే "డ్రైవర్" కాని వెనుక ఛర్జీలు చూసుకొనే "కండక్టర్" కాను.

చెప్పదలచుకున్నది చెప్పేశాను.

చెప్పదగింది మాత్రమే ఇక చెప్తూ ఉంటాను.

చేయగలిగిందంతా చేసేశాను.

చేయదగింది మాత్రమే ఇక చేస్తూ ఉంటాను.

నాకు బదిలీ అయింది.

నేను "పని" నుండి "మౌనా"నికి.

ఇక ఉంటాను. ఏదైనా వింటాను.

వింటూ ఉంటాను.

ఉంటూ వింటాను.

శుభమస్తు

సుగమ సుందర నిగమాంత బోధనానందులు శ్రీమత్ స్వామి సుందర చైతన్యానందులు

-శారదాకుమార్, నెల్లూరు.

"మానస సంచరరే బ్రహ్మణి మానస సంచరరే"

ఇది శ్రీ సదాశివేంద్ర సరస్వతి అవధూత రచించిన కీర్తన.

శ్రీ కృష్ణబ్రహ్మ సాయిగారు దీని రసరమ్యంగా గానం చేశారు వారిందులో. మహామహిమాన్వితులైన అద్వైతసిద్ధులు శ్రీ సదాశివేంద్రులు తమిళనాడు కరూరు దగ్గరనున్న నెరూర్‌లో సమాధి పొందినట్లు చరిత్ర. అక్కడి శివాలయం వెనుక వైపున వున్న బిల్వవృక్ష మూలాన్నే సమాధిగా నేటికీ అర్చిస్తున్నారు ప్రజలు.

మన స్వామి సుందర చైతన్యానందులు ఏ దివ్య ముహూర్తాన ఆ మహిత సమాధిని సందర్శించారో, ఏ విధమైన అనుభూతిని, ఆశీస్సునూ అక్కడ పొంది వచ్చారో గాని వారి జీవిత గమనంపై చెరగని ముద్ర వేసింది. ఆ తర్వాత మనకు అందరికీ తెలుసు. నిగమాంత బోధకాలూ, ముక్తి సాధకాలూ అయినట్టి శ్రీ సదాశివేంద్రుల కీర్తనలపై మన స్వామికి అపారమైన ప్రేమ. నెల్లూరు వి.ఆర్.కాలేజీ ప్రాంగణంలో ఆవరణలో ఒక అపూర్వమైన కీర్తనా సప్తాహం నిర్వహించారు స్వామీజీ 1989 లో. శ్రీవారి కీర్తనలను పాడుతూ వారు పొందిన తన్మయత్వం ఒకవైపు, శ్రోతలకు వారందించిన అనిర్వచనీయమైన అనుభూతి మరోవైపు - ఆ ఏడు నాళ్ళూ ఏడు నాళ్ళుగా జనం స్వామివారి వేదాంతోపన్యాసాలు వినుచు విన్నారు. ఇంతకుముందు అదే జనం అదే కీర్తనలను వినక గాదు, గానకళా కోవిదులు ఎందరో పాడి వినిపించగా విన్నవే అవి. శ్రీ అవధూతవారి కీర్తనల మాధుర్యం వెనుక దాగి వున్న లోతు గాంభీర్యాన్ని అర్థంగా, సులభంగా, రమ్యంగా, సులభగ్రాహ్యంగా స్వామి వారి విధానంలో విన్న ఆ ప్రతిభ అనితరసాధ్యమని నెల్లూరీయులందరూ ఎరుగని సంగతి. శ్రీ సదాశివేంద్రుల వారి ప్రత్యేక ప్రేమకు చిహ్నమైన మన స్వామి రచనలలో 'ఆత్మవిద్యావిలాసం' అను శ్రీ సదాశివేంద్రుల గ్రంథానికి స్వామి ప్రతిభావంతమైన వ్యాఖ్యానాన్ని సంతరించడమే అద్భుత భక్తి సామర్థ్యాలకు చక్కటి ఉదాహరణ.

నెల్లూరులో మళ్ళీ 1994 లో స్వామి భాగవత సప్తాహాన్ని నిర్వహించారు అదే ప్రాంగణంలో. ఎంత గొప్పగా శ్రోతలను ఆకర్షించారో, వారి హృదయాలను కైవసం చేసుకున్నారో - స్వామి ప్రవచనాలు వర్ణించలేము. వ్యాసభగవానుని భాగవతాన్ని, పోతనామాత్యుని తెలుగు భాగవతాన్ని ప్రాతిపదిక చేసుకొని జ్ఞాన యోగ భక్తి యోగ రహస్యాలను విశదీకరించిన సందర్భంలో ఉపనిషద్విజ్ఞానాన్ని మేళవించడమే గాక సంత్ పురుషులైన తుకారాం, నామదేవ్, ఏకనాథ్, కబీరుదాసు, సూరదాస్, తులసీ, మీరాల మధురతమ గీతాలను తమదైన రీతిలో, రసరమ్యంగా గానం చేస్తుండేవారు. స్వామి గళం దివ్యమంగళంగా స్వరలయలను పలికించడమే కాదు, యువతకు సైతం సరసంగా పాడి వినిపించేవారు. ప్రవచన బ్రహ్మగానా ఆన ప్రజ్ఞావిశేషము మన స్వామికి శ్రోతృహృదయ స్పందన కరతలామలకమే. 'ఇదిగో చూడండి' అన్నట్లు, వారి ఘనత అపూర్వ సత్యాన్ని శ్యామసుందరుని మధుర మంగళమూర్తిని దర్శింపజేసి ఆనందాశ్రువులు రాల్చుతున్న శ్రోతలతో పాటు కన్నీరు కార్చేవారు. ఈ బందరాళ్ళలోనూ సాత్త్విక భావసంపద వుంటుందా అని ఆశ్చర్య చకితులను చేసేవారు. ఇలాగే పూతన, శ్రీగోపవత్సలు, శకటాసుర, ధేనుకాసురుల ప్రవేశాన్ని సద్గురు శ్రోతలలో కన్నయ్యకు జరుగబోవు ప్రమాదాన్ని సూచించే ఉత్కంఠతనూ, దుఃఖాన్ని రేకెత్తించేవారు. సభలో ఎవ్వరినీ కదలకుండా చేసేవారు ఆ రోజులలో వున్నవారు అట్టి తన్మయత్వం స్వామి ఆధీనంలో వున్నారని భావించేవారు.

అక్కడి శ్రోతలను తమ ఆధీనంలో వుంచుకొని ఆడిస్తున్నారే, వారి హృదయ స్పందనలను తమ ఇష్టానుసారంగా నియంత్రిస్తున్నారే, ఇది ఎలా సాధ్యమైంది? స్వామి చేసిన ఏ అనుష్ఠానం ఇలా ఫలించింది? శ్రీశంకరుని పట్ల అనంతమైన భక్తితో సేవించినందుకా? శ్రీవ్యాస భగవానుని భక్తి వేదాంత గ్రంథాలను ఆమూలాగ్రం అవలోకనం చేసుకున్న ఫలితంగానా? శ్రీమత్ శంకర భగవత్పాదుల ప్రస్థాన త్రయభాష్యాన్ని ఆకళింపు చేసుకున్న కారణంగానా? ఊహూ - వారు లేరా లేక తనువు నెలను "ఓం నమో భగవతే వాసుదేవాయ" మహామంత్రంతో మూల్గొనేవ చేసిన మహా పుణ్య ఫలం యిలా పరిణమించిందా?

ఇవన్నీ కారణాలే. కానీ, మూల కారణం ఒకటే. వాసుదేవ పరాయణత స్వామి ఊపిరి. భగవద్భక్తుల స్థితి పట్ల కాతరత యీ నారాయణ పరాయణునికి అత్యంత సహజమైనది. ఇలా అనన్యమైన నిష్కామం, నిష్కామకర్మ నిష్ఠ స్వామి జీవితం ఒక సహజాతంగా మారింది. ఇప్పుడు వారు చేయవలసిందేమీ లేదు. వారు ఆడించినట్లు ఆడటమే, పలికించినట్లు పల్కడమే. దాసత్వమూ, సోహమూ, భోగ్యమూ స్వామికి తమ ఉపాస్య దైవము ప్రసాదించినవి. "మూకం కరోతి వాచాలం" అన్నట్లు "పశ్యతి పశ్యతి నాన్యత్ శృణోతి" అన్నట్టి శ్రుతివాక్యాలు స్వామిలో సార్థకతను పొందాయనుకుంటాను.

తన తొలుతటి వైన ఆంధ్ర ప్రజానీకానికి చతుర్విధ పురుషార్థ సిద్ధికై 'మోక్షం మనకు సాధ్యమే' అనే నవనీతంగా అమృతమయమైన శతాధిక గ్రంథాలను రచించి ప్రచురించారు స్వామి. ఈ గ్రంథాలన్నింటా స్వామి ఆత్మతత్త్వ సౌరభం నిక్షిప్తమై స్వామి అనుభవం ప్రస్ఫుటం. ఒక విశేషం ఏమంటే, స్వామి విరచించిన యన్ని గ్రంథాలలోనూ అది గ్రంథంగా చెప్పదగినది 'నామరత్న మాలిక' అను ఆధ్యాత్మ ఆణిముత్యాల 'విష్ణుసహస్రనామమే'. ఈ గ్రంథంలోని నిష్కామ పరిజ్ఞానమూ విజ్ఞానమూ ఒక ఎత్తు అయితే వివృతమైన వాటిలోని భావాల్ని మరొక ఎత్తు. అన్ని గ్రంథాలు శ్లోకార్థ వ్యాఖ్యానాలతో తెలిసీ తెలియని అనాయాసంగా చదువు పుస్తకాలు పుణ్యంగా తెలుసుకున్నారు. స్వామి భక్తి భావాలతో రచించిన మరో గ్రంథరాజం ప్రధానంగా మహారాష్ట్రలో జన్మించిన సంత్ మహాత్ముల జీవిత గాథలున్న 'చంద్రభాగా తరంగాలు'. ఇది విరివిగా చదివి అనుసరించ మననము చేసుకోదగ్గ భక్తిరసమయమైన ఉద్గ్రంథం. దీనిలోని గాథలకు ప్రత్యేకమైన గౌరవం ఒక చక్కనిది.

జన్మతః వైష్ణవ మతావలంబులైన స్వామికి అది శంకరులవారి ఎనలేని భక్తి. ఆచార్యపాదుల ప్రకరణ గ్రంథాలకు స్వామి సంతరించిన వ్యాఖ్యానాలు ప్రతిభా పూర్ణములుగా, సుగమ మనోహరములుగా వున్నాయి. శంకర అద్వైత వేదాంత విజ్ఞానము స్వామికి ప్రాణము. ఇంతా, వాల్మీకి మహర్షికీ, వ్యాస భగవానులకు భక్త్యంజలిగా రామాయణ భాగవతాలను పునర్వ్యాఖ్యానించిన ఒక అపూర్వ ప్రయోగం. హృదయస్పర్శియమైన కథాంశాలను, తాత్త్విక భావనలను స్వామి పొల్లు పోకుండా తమ యీ గ్రంథాలలో జాగ్రత్త వహించారు. ఇక వేదాంత జ్ఞానసారాన్ని అపోశనం పట్టిన అపర అగస్త్యులు స్వామి. పంచకోశ వివేకత్వమూ, అవస్థాత్రయ విశ్లేషణమూ, పంచీకరణ విధానాన్ని కరతలామలకం చేసుకొని వున్న స్వామి నోటివెంట అరటి పండువలె వలిచి శ్రోతల నోటి కందించగలరు.

"జ్ఞాని కేవలం పాలను చూసినంతలోనే పరిపుష్టుడవ్వవారిని పోలినవాడు. విజ్ఞాని పాలను త్రాగి ఆరగించుకొని, బలవంతుడైన వానిని పోలినవాడు" అన్నారు భగవాన్ శ్రీరామకృష్ణ పరమహంస. గీతలోనైతే పరిభాష మార్పువల్ల స్థితప్రజ్ఞుడన్నారు. జీవన్ముక్తులు వలె బ్రతుకీడుస్తున్న కోటి జీవులకు యిలా వేదాంత విజ్ఞానాన్ని పొంది జీవన్ముక్తులై బ్రతకడానికి పొత్తు చెప్పడం విజ్ఞాని లక్షణం. విజ్ఞానము లేక మానవ సేవ లేదు. ప్రేమ వినా నిజమైన మానవసేవ సాధ్యపడదు.

శివ దయా శతకం లోని "స్మర స్మర స్మరయే దయే" అని ఆరంభమయ్యే శ్లోకంలో శ్రీమచ్ఛంకరభగవత్పాదులు "బుధేషు నిరతాత్మ దయో" అని వాడడం జరిగింది. దయాదేవి (లక్ష్మీదేవి) దాని నిర్వహించవలసినప్పు దయాపాలనము అనే బాధ్యతను విజ్ఞానులపై (బుధులపై) వుంచి వారిచే ఆ పని నిర్వర్తింప చేస్తుందని వాక్రుచ్చారు. అత్యంతమైన జీవపాలనం మోక్ష ప్రదాయనమే కదా!

జీవితాంతమన్నా లైన స్వామివారు ప్రజ్ఞా పాటవంతోనూ, స్వార్థరహితత్వంతోనూ ఇట్టి ప్రబోధ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జీవోద్ధరణానికి అంకితమయ్యారన్నది వున్న మాటయే. అతిశయోక్తి కాదు. భగవత్పాద గ్యానదాతలైన మన స్వామికిది అత్యంత సహజకార్యమే అవుతుంది.

భగవద్గీత 18వ అధ్యాయంలో భగవాన్ గీతాబోధను చేస్తున్నవారు తమకెంత ప్రియులో స్పష్టంగానే చెప్పివున్నారు.

బద్ధజీవులకు విముక్తి ధర్మాచరణమనే రాజబాటలో ప్రయాణించడం ద్వారానే లభిస్తుందని సూచిస్తారు స్వామి. చిత్తశుద్ధిలేక జ్ఞానప్రాప్తి లేదు గనుక ధర్మాచరణం ముక్తికి అవశ్యక మంటారు వారు. రాగద్వేష భయాలతో కొట్టు మిట్టాడుతున్న మనిషి స్వరూపతః శుద్ధ సత్వ స్వరూపుడైన శ్రీహరి దరిజేరగలడా? సత్య ధర్మ పరాక్రముడై, శాశ్వతధర్మగోప్త అయిన పరమాత్మ ప్రాపును పొందగలడా? గీతలో చెప్పబడిన **"నివశిష్యసి మయ్యేవ"** అను హామీ ఒక అధర్మ పరాయణునికి అన్వయిస్తుందా? దుష్ట శిక్షణార్థ మవతరించిన నందనందనుడు దుశ్శాసనునికి తోడ్పడగలడా? అధర్మశీలునికి భగవదాభిముఖ్యం కల్గనేరదు. ముఖ్యంగా రామాయణాన్ని పునర్వచించడంలో స్వామి అంతర్యం యిదే అనుకోవాలి. సాత్త్విక స్వభావమూ, ధర్మనిష్ఠా తోబుట్టువుల వంటివి.

జ్ఞానబోధ విషయంలో స్వామి కమిట్‌మెంట్ (నిబద్ధత) అసమానమైనది. నెల్లూరులోనే భగవద్రమణుల 'ఉపదేశ సారం' అను 30 శ్లోకాల గ్రంథాన్ని పదిరోజులపాటు కూలంకషంగా విడమరచారు. ఈ బోధన ద్వారా స్వయంగా తామూ ఉన్నతిని పొందుతున్నా నంటారు స్వామి.

స్వామి చక్కని ఉపమానాలతో, ఉదాహరణలతో గదా ప్రవచిస్తారు! ఇవి గంభీరమైన వారి లోకజ్ఞతకు నిదర్శనాలుగా వుంటుంటాయి. అవసరమైన చోట రవన్ని చురకలు అంటించకుండా వూరుకోరు. అత్తాకోడళ్ళ సమస్యే తీసుకుని స్వామి ధర్మమార్గమే దానికి పరిష్కార మార్గమని చెబుతారు. "నీ కూతురిని చూచే విధమూ, నీ యింటి కోడలిని చూచే పద్ధతికీ యింత తేడా అధర్మమని" అత్తలనూ, "మీ అమ్మ విషయంలో ఒక రీతిగా, మీ అత్త విషయంలో మరొక విధంగా వుండటం సబబేనా?" అని కోడళ్ళనూ సభ అంతా నిశ్శబ్దమై వినే విధంగా బుద్ధి గరపుతారు. ఇటువంటివి ఎన్నైనా పేర్కొనవచ్చు.

రథస్థుడైన పార్థుడు తన ముందున్న కేశవుని చూస్తూ విభ్రాంతించినట్లే సుందర చైతన్యానందులు తమ ఎదుటనున్న శ్యామసుందరుని మంగళ మనోజ్ఞమూర్తిని దర్శిస్తూ వేదికపై విభ్రాంతిస్తారు. లోకార్యక్షుడే స్వామి సభల కిప్పుడు అధ్యక్షుడు కావడం ఆనందదాయకం. పచ్చిగాని కచ్చా వేదాంతాన్ని వేదికపై నెక్కి వినిపించే అధ్యక్ష బ్రువులుండరు గదా!

పిల్లనగ్రోవి గాని, వయొలిన్ గాని తమలో నుంచి ప్రసరిస్తున్న మధుర మంజులనాదం ఎలా ఏర్పడి వెలువడుతున్నదో తెలుసుకోలేవు. అవి జడవస్తువులు. ఆనంద సదుజ్జ్వల చిన్మయమూర్తి ఆ గిరిధారి తన చేత పల్కిస్తున్న తీరుకు మురిసిపోయే అవకాశం స్వామి కున్నది. పలికేది స్వామి పలికించేది వాసుదేవ పరమాత్మ. నిమిత్త మాత్రులై వుంటూ యీ మహనీయ భగవల్లీలను అనుభవిస్తున్నారు స్వామి. లోక సంగ్రహ తత్పరులై నిష్కామ బుద్ధితో అహోరాత్రులు - జనతా రూపంలో కన్పిస్తున్న - హరిని సేవిస్తున్నారు.

'స్వయం తీర్త్వా పరాంస్తారయ' అను విధివాక్యాన్ని ఉపలక్షించియే స్వామి 'విచారము - అనుభవము - ప్రచారము' అను మహదాశయాన్ని ఎన్నుకొని స్పష్టమైన అవగాహనతో, తమ అపూర్వ నిబద్ధతతో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

ఇంత చదివీ, ఇంత నేర్చీ, ఇంత వ్రాసీ, ప్రవచించీ, ఇంతటి ఖ్యాతి నార్జించీ స్వామి ఏ మాత్రమైనా గర్విస్తున్నారా? లేదు. అప్రతిమాన ప్రతిభా భాస్వంతు లైనప్పటికీ, ఉపజ్ఞాతిశయము తోడై వున్నప్పటికీ, స్వామిలోని వినయశీలత అణు మాత్రమైనా చెక్కు చెదరలేదు. "మహాత్ముల ఉచ్ఛిష్టాన్ని నెత్తిన వుంచుకుని ఇలా వూరూరా తిరుగుతున్నాను" అని సభలో పల్కడం స్వామికే చెల్లును. నిగర్వత కిదిగదా పరాకాష్ఠ!

స్వామిలోని ప్రధానలక్షణం దుఃఖిత జీవుల పట్ల ప్రేమ పూర్వకమైన అసహిష్ణుత. 'న చ ధర్మో దయాత్పరం' దయకు మించిన ధర్మం లేదు అను శాస్త్రోక్తి ననుసరించి స్వామి అజ్ఞాన నివృత్తి ద్వారా ఆత్యంతిక దుఃఖనివృత్తికై వేదాంత సత్యాలను దాపరికం లేకుండా వ్యాప్తికి తెస్తున్నారు. భక్తి ప్రచారం పేరుతో సాత్త్వికతనూ, ధార్మిక, తాత్త్విక అవగాహననూ సంఘాలలో విస్తరింప జేస్తున్నారు.

జ్ఞానబ్రహ్మ, ప్రవచన వాచస్పతి అయిన స్వామి సుగమ సుందరంగా వేదాంత బోధనలను సల్లడలా వెదజల్లుతూ వున్నారు. ప్రేమమూర్తి యైన స్వామికి ఇదే నా ప్రేమాంజలి. స్వామి మంగళకరమైన జీవయాత్ర నిండు నూరేళ్ళు సాగాలనీ, లోకంలో వారి సత్కీర్తి చిరస్థాయిగా వుండాలనీ శ్రీహరిని ప్రార్థిస్తూ స్వర్ణోత్సవ శుభకామనలను నివేదిస్తున్నాను. మంగళం మహత్.

హరిః ఓం.



రూప చైతన్యం





అపురూప చైతన్యం



యజ్ఞ చైతన్యం



జన చైతన్యం

సత్సంగ చైతన్యం

కళాచైతన్యం
ధవళేశ్వరం లో ఆశ్రమం



OUR SWAMIJI

If we analyse far enough, we find ourselves living in a strange society wherein people are blind in spite of their eyes, deaf in spite of their ears and miserable in spite of all their wealth and comforts. The rampant corruption, the wide spread atrocities and the restlessness that pervades the human mind as a result of this, are a testimony to this fact. This peculiar state of things will continue to exist until we come to know the true import of life.

We belong to the race of the *rishis* and the ancient culture of the *Upanishads*. Our ancestors were seers who were hallowed portals of eternal bliss. The path which they paved for us to reach this abode of eternal bliss is the path of truth and righteousness. Even amidst appallingly difficult circumstances our saints and seers marched forward with courage and single-minded determination to reach their goal. The timely arrival of these great souls in the world has kept the stream of *Sanatana Dharma* flowing perennially.

In recent years Swami Vivekananda, Swami Ramatheertha, Swami Chinmayananda and now, more recently, our contemporary - Gyana Brahma, Arsha Vidya Vaachaspati, Swami Sundara Chaitanyananda - have taken great pains and done a distinguished service in this line.

Poojya Swamiji was born on 25th December, 1947. The year when India gained her independence was perhaps chosen by destiny to liberate mankind from the shackles of ignorance. His parents named him Sundara Rajan.

Sundara Rajan's habit of closely observing and analysing the bitter, inevitable experiences of life had moved him towards the spiritual world even in his childhood. His pious mother Smt. Ranganayakamma was a great influence on him. A soft and tender heart filled with devotion and an unflinching faith in Lord Krishna steered the young Sundara Rajan towards his goal of interpreting rightly our ancient and sacred *Upanishadic* knowledge to the present generation and thus serving the cultural cause of the nation.

The intelligent and novel methods of teaching adopted by Swamiji gives a logical understanding of the hows, whys and wherefores of religion. He explains exhaustively the deeper significance and the truer implications of our scriptures and brings them within the intellectual appreciation of the educated as well as the uneducated masses and in this way, having convinced them of the glory of our religion, encourages them to live the healthier values of life. This is how Swamiji attracts millions as a spiritual orator.

The Blessed Saint :

Appreciating Swamiji's erudition and oratory that has a flourish of rhetoric and a tuneful diction, Jagadguru Sri Visweshatheertha Swamiji, head of the Pejawar Math has honoured him with the title *Gyana Brahma.*

Today man needs, more than his food, clothing or shelter, a truer way of life based upon a better understanding of the ultimate purpose in life. Swamiji has made this knowledge available to the society and helped us live the religious and philosophical values-of-life through his *satsangs.* As a founder of 200 *satsangs* Swamiji has been blessed with the title *Satsanga Prachaaramani* by Jagadguru Jayendra Saraswati Swami of Kanchi Kaamakoti Peetham.

Sri Shuddhananda Bharathi, the founder of Yoga Samaj, who has worldwide renown as a poet-saint was a close associate of divine personalities like Sri Shiridi Baba, Ramana Maharshi, Sri Aurobindo and Swami Sivananda. He had given our Swamiji spiritual initiation and had lauded him as the *Torchbearer of Sanatana Dharma.*

In his foreword written to the book *Vishnu Sahasranamamu* by Swamiji, Swami Ranganaathananda, the President of Ramakrishna Math, Hyderabad, had stated that the Telugu-speaking world would forever be indebted to Poojya Swamiji for the number of valuable books he had written on various subjects. Appreciating the unprecedented level of Swamiji's spiritual service to society Swami Chinmayananda had said, *'The work done by Swami Chaitanyananda thrills me to no end. This is exactly what is to be done if they must organise a successful and silent campaign for our cultural revival through Vedanta study.'*

Books and Cassettes :

A group of 64 spiritual and cultural organisations of Visakhapatnam had honoured Poojya Swamiji with a gold crown and had conferred on him the title, *Arsha Vidya Vaachaspati.* Poojya Swamiji is the author of more than 150 books and runs a spiritual magazine *Giridhaari* that has a circulation of 30,000 copies with 10,000 life memberships. Audio cassettes of songs and *bhajans* composed and sung by Poojya Swamiji are a source of great inspiration to devotees and spiritual seekers.

Miracles and Wonders :

Many devotees of Poojya Swamiji claim to have seen him perform miracles but Swamiji does not accept it. His path being the path of knowledge he does not agree with such things as miracles and superhuman acts. When questioned on this Poojya Swamiji replied: *"The only thing that is superhuman and divine in this world is Atmagyana. The rest are all demonstrations of clever magical tricks. I have no interest in such things. Explaining Atmagyana is the miracle a preacher can work. Listening to the teachings with great interest is the miracle of the listener. Showering His grace upon His devotees is the miracle of God, and to spring forth in all its beauty and splendour at the divine touch of God is the miracle nature can perform."*

Our Dowlaiswaram Ashram :

In the year 1984, on November 11th, Poojya Swamiji had established his *Ashram* in Dowlaiswaram on the banks of Godavari. That evening before a large audience Swamiji had declared that he would stay there only for 10 years. Accordingly, after a decade Swamiji had laid the foundation for the new Sundara Chaitanya Ashram in Hyderabad.

The Modern Brindavan :

On the banks of the holy Godavari in the vicinity of Dowlaiswaram shrines forth with heavenly glory the Sundara Chaitanya Ashram; the Brindavan of our times. Enlightening literature blends with melodious music to transport us to the heights of celestial joy in this beautiful Ashram which has none to match its serenity and sanctity but for the ancient Kanvashram. It is a divine hermitage where thousands seek solace from the pangs and pains of life; a place where countless people tired of the toils and trials of life, throng to recover and regain strength. Natural surroundings, reverberating with divine music and studded with "Dhyana Kutirs" enhance the beauty and value of this abode of saints which eternally welcomes, soothes and enlivens the devotees.

Our Hyderabad Ashram :

The Sundara Chaitanya Ashram at Hyderabad is built in the country-side away from the din of the city. It is a picturesque construction, both beautiful and sacred, cradled in the lap of Mother Nature. Overlooking green fields and clustered around by mango and guava orchards the ashram provides an excellent atmosphere for serene contemplation.

The Ashram is a huge complex spreading over an area of 10 acres. It has in it - Bhagavan Murali Krishna Mandir, Dhyana Mandir, Sarada Nilayam, Annapurna Kshetra, Sant Kuteers, Guest Kuteers, Karyalaya, Brahmacharis Kuteers - all set among landscaped gardens. Three gigantic archways exquisitely designed and erected over wide roads lead one into ones spiritual world.

The temple which is 82 feet high is a magnificient two storeyed edifice having a radius of 36 feet. On the first floor is the Krishna Mandir and the ground floor is the Dhyana Mandir. The elaborately carved dome of the temple is 36 feet high. Huge wooden doors with ornate sculptures remind one of the artistic splendour of the bygone ages. The entire structure rises majestically from the middle of a circular pond decorated with fountains and beautiful statuettes depicting the life

of Sri Krishna. All these were conceived, planned and designed solely by our Swamiji and built with in an unbelievably short span of ten months. Truly, therefore, it mirrors the spiritual brilliance, beauty and grandeur of our Pujya Swami Sundara Chaitanyanandaji Maharaj.

The inauguration of the Ashram Coincided with that of the 18-day Golden Jubilee Gyana Yagna on the 6th of December, 97. Viswa Santi Homam was also started on the Ashram premises on the same day. In the evening the 134th Gyana yagna was commenced at the Nizam College Grounds by H.H. Swami Ranganadhanandaji, President, Rama Krishna Math, Hyderabad. The other spiritual luminaries to grace the occasion were Sri H.H. Jayendra Saraswati Swamy of Kanchi Kamakoti peetham, Sri Sankara Vijayendra Saraswati and Sri Ananyanandaji, President, Adwaita Ashram, Himalayas.

On the morning of 10th December, the 6.5 feet tall marble idol of Bhagavan Sri Krishna was installed by H.H. Sri Jayendra Saraswati Maharaj. Later, the Viswa Santi Homam was also concluded. Kumbhabhishekam at the top of the 82 feet tall temple was performed jointly by Pujya Sri Swami Sundara Chaitanyanandaji Maharaj and Pujya Sri Swami Viswesha Theerthaji Maharaj of Pejawar Math, Udipi. Both the Swamis addressed and blessed the thousands of devotees who thronged the ashram to witness the grand proceedings there. Later, all the devotees were served with lunch.

On the same evening there was a Sant Sammelan at Nizam College Grounds. Pujya H.H. Sri Chidanandaji Maharaj, President, Divine Life Society, Rishikesh had also graced the congregation beside Pujya H.H. Sri Viswesha Theertha Swamiji and our Pujya Swamiji. It was a feast to the ears of the audience to hear their divine messages and also to the eyes to see these great saints worshipped and honoured.

On the morning of 24th there was *Nagarotsavam*-a grand religious procession on an unprecedented scale with thousands of enthusiastic people joining in. On the same evening, the year-long state wide Sundara Chaitanya Golden Jubilee Celebrations were concluded at Nizam College Grounds at an auspicious function with a brilliant display of spiritual grandeur. The young and dedicated Swami was honoured for his great service to Sanatana Dharma, with a gold crown with all the pageantry of a coronation.

On the 25th December was the Celebration of Swamiji's much awaited 50th Birthday in the sacred precinets of Sundara Chaitanya Ashram. Seated in a large lotus designed and decorated by the devotees, Pujya Swamiji looked a true picture of Gyana Brahma which will remain for ever in the hearts of all those present there.

The capital city of Hyderabad will hence be the base for the stupendous spiritual services of Pujya Swamiji to mankind across the Atlantic and the Pacific Oceans. Consecrated by the sublime services of H.H. Swami Sundara Chaitanyanandaji Maharaj, Hyderabad will be the most fortunate city in India in the future period of history.

Hail, Hail renaissance

The Era of Sundara Chaitanya has begun. Swami Sundara Chaitanyananda's Gita Gyana Yagnas have marked a new epoch in the history of Hindu culture. As our guide and Master, he resolves to make each one of us morally strong, spiritually evolved and ethically good. He works with deligence and a consistency of purpose to bring about an inward conversion and the necessary orientation in the wisdom of the individual and leads him towards perfection.

Param Pujya Swamiji is a great devotee, an Ascetic of rare dignity and a saint of the highest order. He touches the hearts of millions with angelic softness and divine compassion. In his divine presence false illusions and foggy notions that shroud the intellect vanish like vapour before Sun; and mentalities as hard as bronze and ideas as unbreakable as iron melt like snow.

His writings and speeches have succeeded in convincingly presenting the scientific conclusions of the Vedas, Puranas and Itihasas bringing about a change of heart in those who have no faith at all.

His vast knowledge, Oratory, literary and intellectual skills have been fully utilized by Swamiji in training our generation to live the Hindu-way of life. Pure at heart, noble in thoughts, magnanimous in attitude and indescribable in faculties, Swamiji is a celebrity of great calibre. Today, Pujya Swamiji is deified and wroshipped by millions. *"Pen is mightier than sword"* goes the saying and the pen has indeed been Swamiji's powerful instrument of religious propaganda and missionary work of spreading the vital values of our culture through the hundred and fifty books he has written. So far, Swamiji has established two hundred Satsangs. Super - human in his wisdom and power, Swamiji miraculously helps the unfoldment in each individual through these Satsangs - if the seeker's intentions are noble, his faith strong and his dedication complete. Swamiji is a teacher who understands the taught. He consoles, uplifts, and fathers the spiritual aspirant in every one of us. His voice charms the ear and his music thrills the heart. He is an ocean of eloquence and whenever he speaks, the place of the yagna is transformed into a pilgrim centre. It is a sea of humanity and we see around us men and women old and young, the lay and the learned, students, teachers, scientists, philosopheres, sceptics and athiests listening to him amazed and awe - struck. We feel we are one among a congregation of Godmen and saints. As we listen with rapt attention the time flies, the miracle is worked and we return home pure at heart and sublime in thoughts.

Jai Jai Gurudev

ఆశీర్వచనములు - ఆచరణలు

శ్రీ స్వామి సుందర చైతన్యానంద

నిరంతర తపోధ్యానాలతో, అతిథి అభ్యాగతుల సేవతో సంతృప్తికరమైన జీవితమును సాగిస్తున్న ఒక గృహస్థ భక్తుడు సాధు దర్శనానికి ఒక ఆశ్రమానికి వెళ్ళాడు. అక్కడ దండకమండలాదులను ధరించి ఆసీనులై యున్న సన్యాసిని దర్శించాడు. సాష్టాంగ దండప్రణామం చేశాడు.

సన్యాసి :- నారాయణ . . . నారాయణ . . . నీకు శుభము కలుగుగాక!

గృహస్థుడు :- నాకు అశుభ మెన్నడూ కలుగ లేదు స్వామీ!

సన్యాసి :- నీ అదృష్టము వృద్ధి చెందుగాక!

గృహస్థుడు :- నాకు దురదృష్టమేమిటో తెలియదు స్వామీ!

సన్యాసి :- నీవు సదా తృప్తితో జీవించెదవు గాక!

గృహస్థుడు :- నా జీవితంలో అసంతృప్తి అనేది లేనేలేదు స్వామీ!

సన్యాసి :- నీవు సుఖపడెదవు గాక!

గృహస్థుడు :- నేను ఎప్పుడూ దుఃఖపడలేదు స్వామీ!

సన్యాసి :- నీ అభీష్టము సిద్ధించుగాక!

గృహస్థుడు :- నాకు అభీష్టములే లేవు స్వామీ!

సన్యాసి :- విచిత్రమైన వాడివిలా ఉన్నావు. అయితే, ఇంతకీ నా దగ్గరికి ఎందుకు వచ్చినట్లు? ఇలా ప్రతి దానికి విడ్డూరపు సమాధానాలిస్తున్నావు.

గృహస్థుడు :- క్షమించండి స్వామీ! విడ్డూరాలు, విచిత్రాలు తమ దయవల్ల నాకు తెలియవు. నేను పలికినవన్నీ వాస్తవాలే.

1. ఈ సృష్టికి సృష్టికర్త భిన్నంగా లేడు. అంతా ఈశ్వరమయమే. అంతా మంగళమే. ఇక అశుభ మనేది ప్రత్యేకంగా ఎక్కడుంది?
2. స్వామీ! అర్హత లేకపోయినా లభించేది అదృష్టము. ఇదే నిజమైతే కార్యకారణ సంబంధము అర్థం కాదు. అర్హత ఉండి పొందేటప్పుడు అదృష్టము అనే పదానికి అర్థమే లేదు. కనుక నాకు అర్హతలపై విశ్వాసమే గాని అదృష్టాలపై ఆశ లేదు.
3. స్వామీ! తృప్తి, అసంతృప్తి అనేవి సంబంధిత సత్యాలు. ఆశల మధ్య కొట్టుమిట్టాడే వారికి తృప్తిని అనుసరించే ఉంటుంది అసంతృప్తి. ప్రసాద మనస్తత్వముతో జీవించేవారికి సదా సంతృప్తియే. అసంతృప్తి సమీపించనే లేదు.
4. ప్రియమైన దానియందే కదా స్వామీ సుఖం లభించేది? అందరికీ సదా ప్రియమైనది ఆత్మయే కదా! 'ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి' - . . . ఆత్మ స్వతః సిద్ధమే కదా స్వామీ? కనుక సుఖము ఉన్నదే కదా! పొందే దేముంటుంది ప్రత్యేకంగా?
5. కోరికలు దుఃఖానికి కారణములని తమలాంటి మహాత్ములే సెలవిచ్చి యున్నారు. పరమాత్మను దర్శిస్తూ జీవించేవారికి అసంతృప్తియే లేదు. అసంతృప్తి లేనివారికి అభీష్టాలు ఎలా ఉంటాయి?

సన్యాసి :- అయితే నా వద్దకు ఎందుకు వచ్చినట్లు?

గృహస్థుడు :- అద్దం వద్దకు ఎవరు వెళ్ళినా ముఖం చూసుకొనేందుకే. మహాత్మా! సాధువులను దర్శించుట స్వాత్మ ప్రకాశములో రమించుటకే కదా! స్వాత్మ దర్శనానికే కదా! చాలు. నాకు ఏమీ వద్దు. మీ జ్ఞాన వీక్షణాలు చాలు. ఆ ఆత్మతేజములో రమించడానికే వచ్చాను. సెలవు. (గృహస్థుడు నమస్కరించి బయట పడ్డాడు. సన్యాసి ఉన్నచోటే ఉన్నాడు)

సత్యావలోకనం :- జ్ఞానములేని సన్యాసి కన్నా జ్ఞానము గల గృహస్థే మేలు. ఆత్మజ్ఞానము లేని ఆశ్రమాలన్నీ శ్రమలే. పరమహంస పరివ్రాజకాచార్యులని చెప్పకొంటూ ప్రజలను ప్రలోభాలకు గురిచేయకూడదు. కూపస్థ మండూకాలు కైవల్య సాగరంలో ఓలలాడలేవు.



నవవిధ భక్తితత్త్వములు - శ్రీగురుదేవులు

ఆచార్య ప్రభాకర శ్రీకృష్ణ భగవాన్

ఋషి ప్రోక్తమైన ధర్మం ఆర్షధర్మం. అతీంద్రియ జ్ఞాన సంపన్నులైన మహర్షులు తమ దివ్య ఆత్మానందానుభూతులతో, విశ్వమానవ కళ్యాణాపేక్షతో అందించిన అపురూప జీవిత సత్యాలే ధర్మ జ్యోతులై, లోకాన్ని చైతన్య చకచ్చకితం గావిస్తున్నవి. మానవుని మనుగడకు, మహోన్నతస్థితికి ధర్మానుసరణమే మూలకంద మని మహర్షుల దివ్యప్రబోధము. ఆ మహనీయుల దివ్య స్పర్శతో పునీతమైనది పవిత్ర భరత భూమి.

ధర్మార్థ కామమోక్షములనే చతుర్విధ పురుషార్థ సముపార్జనయే భారతీయుల జీవిత పరమార్థము. అందుకు పరిశ్రమించుటయే మహోన్నత లక్ష్యము. ధర్మాచరణతో జీవితాన్ని పవిత్రం గావించుకొని, అర్థకామములను పరిమితం చేసుకొని, మోక్షసామ్రాజ్యాన్ని అధిరోహించడమే ధర్మప్రబోధము. ఇదే సనాతన ధర్మ వైభవము.

కర్మ, భక్తి, జ్ఞాన మార్గములు మోక్షధామమునకు మానవుని పయనింపచేయు మహనీయ సాధనములు. ఈ సాధన సంపద ఎంతో మందిని తరింపచేసి, పరమేశ్వరుని దివ్య లీలావిభూతులను అనుగ్రహించినది. సత్కర్మానుష్ఠానముతో, అంతఃకరణ శుద్ధిని గావించుకొని, జ్ఞానమును పొందుటయే పరమార్థము. సత్కర్మాచరణముతో అంతఃకరణము పరిశుద్ధమగును. పరిశుద్ధమగు అంతఃకరణముండిన గాని, జ్ఞానము రాదు. కనుకనే కర్మ, భక్తి, జ్ఞానములు మూడును వరములుగా విలసిల్లుచున్నవి. ఎంతోమంది మహనీయులు, సర్వసంగ పరిత్యాగులు, సాధువులు, సంత్‌పురుషులు, ఆధ్యాత్మిక ప్రచారకులు భక్తి, జ్ఞాన మార్గములను ప్రబోధించుచు, జన జీవనంలో వెలుగురేఖలను వెదజల్లుచున్నారు.

శ్రీ స్వామిసుందరచైతన్యానంద మహాతపస్వి. మూడు దశాబ్దాలుగ ఆంధ్రావనిని తన వచో విలాసంతో ఉఱ్ఱూత లూగిస్తున్న వచస్వి. తన ప్రసంగాలతో తెలుగునేలలోని నాలుగు దిక్కులను పుళకించిన యశస్వి. లక్షలాది ప్రజానీకపు గుండెల్లో కొలువున్న మనస్వి. తన ప్రవచనాల పారిజాత ప్రసూన పరిమళాలతో దేశాన్ని సుగంధ భరితం గావిస్తున్న ధన్యజీవి. మహర్షుల మార్గాన్ని అనుసరిస్తూ, భక్తి తత్త్వాన్ని బోధిస్తూ, జ్ఞాన మార్గాన్ని ఉపదేశిస్తూ, తనదైన బాణితో, తనదైన వాణితో, విలక్షణ లక్షితులైన శ్రీ స్వామి సలుపుతున్న ధార్మికసేవలు, సద్యోహృద్యం, సహృదయనైవేద్యం.

"మోక్షసాధన సామగ్ర్యాం భక్తిరేవగరీయసీ" మోక్షసాధన సంపత్తిలో భక్తియే గొప్పది. సర్వ జన సామాన్యానికి అనుకూలమైనది. అనుసరణీయమైనది. భక్తిమార్గంలోనే పయనించి, సామాన్యులు అసామాన్యులై, మాన్యులైన వైనం లోకవిదితమే. పరమప్రేమస్వరూపమైన భక్తి తత్త్వం సచ్చిదానంద స్వరూపుడైన పరమాత్మ పాదపద్మములను అర్చించే దివ్య మంగళ స్వరూపం. భక్తియే ముక్తికి సోపానం. భక్తి హృదయమందలి మాలిన్యమును తొలగించును. వైరాగ్యమును కలిగించును. విషయ భోగాసక్తిని నశింపచేసి, భగవంతుని యందు అనురాగమును కలిగించును. జ్ఞానోదయమునకు భక్తియే మూలకందము.

భక్తి తొమ్మిది విధములని ప్రహ్లాదకుమారుడు తన తండ్రి హిరణ్య కశిపునితో అనినట్లు భాగవతమున కలదు.

శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం

అర్చనం వందనం దాస్యం సఖ్య మాత్మనివేదనమ్

1. **శ్రవణం:-** భగవంతుని దివ్య గుణ లీలా విభూతులను వినుట.
2. **కీర్తనం:-** భగవంతుని నోరారా కీర్తించుట.
3. **స్మరణం:-** నిరంతరం భగవానుని స్మరించుట.
4. **పాదసేవనం:-** పరంధాముని మంగళప్రదమైన పాదపద్మములను సేవించుట.
5. **అర్చనం:-** భగవంతుని నిండు మనస్సుతో అర్చించుట.
6. **వందనం:-** పరమేశ్వరునికి నమస్కరించుట.
7. **దాస్యం:-** భగవంతునికి దాస్యము చేయుట.
8. **సఖ్యం:-** భగవంతునితో స్నేహభావము సల్పుట.
9. **ఆత్మనివేదనం:-** పరమాత్మకు ఆత్మనివేదనము గావించుట.

ఈ నవవిధ భక్తి మార్గములు మానవుని కడతేర్చుటకు దోహదపడును.

శ్రీ స్వామి సుందర చైతన్యానందులవారు తమ ప్రసంగములలో సందర్భానుసారముగ, ఈ నవవిధ భక్తి లక్షణములను ప్రస్తావిస్తూ, వాటి వైశిష్ట్యమును విశదీకరిస్తారు. భక్తిభావ ప్రబోధాత్మకములైన తన కీర్తనలతో సదస్సులను ఆనందాబ్ధిలో ముంచి తేలుస్తారు. అది ఒక రస జగత్తు. దానికి మకుటంలేని మహారాజు శ్రీ స్వామి. ఈ నవవిధ భక్తి లక్షణాలకు లక్ష్యంగా శ్రీస్వామినే మనం దర్శించవచ్చు. కర్త, కర్మ, క్రియలుగా వారినే భావించవచ్చు. సంభావించవచ్చు.

1. శ్రవణము

ఈ సమస్త చరాచర జగత్తు సృష్టి, స్థితి లయములకు కారణభూతుడైన పరంధాముని దివ్యగాథలను వినుట "శ్రవణము" అనబడును. శ్రవణము వలన అజ్ఞానము పటాపంచలగును. జ్ఞాన ముదయించును. సముదాత్త, సుందర భావములు రెపరెపలాడును.

శ్రీ సుందర చైతన్యానందులవారి ప్రవచనముల "శ్రవణము' 'అసంఖ్యాక భక్తకోటికి సద్గతిని ప్రసాదించును. సన్మార్గమును ప్రబోధించును. సత్సంగమును ప్రోత్సహించును. అశాంతి, అసహనములను దూరము చేయును. ఆధ్యాత్మిక భావ చైతన్యమును అనుగ్రహించును. ఆత్మానుశీలనా దృష్టిని పెంపొందించును.

2. కీర్తనము

అనంత కళ్యాణగుణాభిరాముడైన భగవంతుని దివ్య వైభవ ప్రాభవములు కీర్తనీయములు. సంకీర్తనీయములు. ఆ మహనీయుని వైభవమును గానము చేయుటయే "కీర్తనము".

శ్రీ సుందర చైతన్యానందులవారు తమ హృద్యమైన "సంకీర్తన" తో, కమనీయ కంఠస్వరంతో, మధుర గానలహరితో భక్తజనాన్ని రసప్లావితం గావించిన మధుర ఘట్టాలు అసంఖ్యాకం.

"అభంగము"లతోబాటు శ్రీత్యాగరాజస్వామి, జయదేవ, అన్నమయ్య, శ్రీసదాశివ బ్రహ్మేంద్రుల రచనలను గానము చేయునపుడు, శ్రోతలు పరవశించి పరవళ్ళు త్రొక్కటం చిరస్మరణీయం.

3. స్మరణము

సర్వకాల సర్వావస్థలలో భగవంతుని మనస్సున నిలుపుట "స్మరణము" అనబడును. ఈ "స్మరణము" వలన మనస్సునకు అలజడి తగ్గి, ప్రశాంతత చేకూరును. ఆనందానుభూతి లభించును. హృదయము నిర్మలమగును. సద్భావ పరంపరలు తొణికిసలాడును.

శ్రీ స్వామిసుందరచైతన్యానందులవారు ఆశ్రమంలోనైనా సరే, వేదికలపైనైనా సరే, ప్రసన్న వదనంతో "స్మరణము" గావించుట భక్త ప్రపంచమునకు తెలియనిదికాదు.

4. పాదసేవనము

భగవంతుని పాదపద్మములు. సదా సేవనీయములు భక్తుల సమున్నతికి మంగళ తోరణములు. సర్వజీవకోటికి ఆశ్రయములు. ముక్తి ప్రదాన కారకములు.

శ్రీ సుందర చైతన్యానంద మహాస్వాములవారు శ్యామసుందరుని "పాదసేవనము"లో మైమరచి, పులకించి, పరవశించెదరు.

5. అర్చనము

సర్వ వ్యాపకుడైన భగవంతుని చిత్త చాంచల్యము లేకుండా పూజించుట కష్టసాధ్యమని తలచి, ఒక విగ్రహములో భగవంతుని స్వరూపమును భావించి, పూజించుట "అర్చనము" అనబడును. "వైకల్యము" లేని మనస్సుతో "కైవల్యము"ను పొందుటకు "అర్చనము" ముఖ్య సాధనము. భగవంతుడు అర్చావతార స్వరూపంతో భక్తులను అనుగ్రహించును.

శ్రీ సుందర చైతన్యానందులవారు సర్వోపనిషత్సారమైన భగవద్గీతను అనుగ్రహించిన శ్యామసుందరుని అర్చనా విశేషములతో ఆరాధించి, ఆ మహనీయుని దివ్యానుగ్రహ విశేషమును పుష్కలముగా పొంది మనకు ఆరాధ్య దైవంగా భాసిల్లుతున్నారు.

6. వందనము

భగవంతుని సవినయముగా, భక్తి ప్రపత్తులతో నమస్కరించుట "వందనము" అనబడును. భగవంతుని "వందనము" తో మన బ్రతుకు "నందనవనము" గా మారుతుంది.

ఐదు కర్మేంద్రియములను, ఐదు జ్ఞానేంద్రియములను నిగ్రహించి, రెండు చేతులను జోడించి, నిండుమనస్సుతో, కరుణా సాగరుడైన భగవంతునికి నమస్కరించటం "వందనము".

శ్రీ స్వామి సుందర చైతన్యానందులవార్ు తమ ఆరాధ్య దైవానికి వందనము అర్పిస్తూ, మనకు వందనీయులైనారు.

7. దాస్యము

సర్వసమర్పణ మొనరించి, భగవంతుని కైంకర్యములను గావించుచు, శ్రీ స్వామివారి సేవలను చేయుట "దాస్యము" అనబడును. భగవంతుడు స్వామి. భక్తుడు దాసుడు. భగవంతుడు ప్రభువు. భక్తుడు భృత్యుడు. అహంకార, మమకారములను విసర్జించినగాని, "దాస్యము" అలవడదు.

శ్రీ స్వామిసుందరచైతన్యానందులవారు, పరమ భాగవతోత్తములు. శ్రీకృష్ణస్వామి సేవలో అనుదినం, అనుక్షణం జీవితాన్ని పండించుకొంటున్న మహనీయమూర్తి.

8. సఖ్యము

లోకంలో ఎంతో మధురమైనది, మనోహరమైనది స్నేహం. స్నేహ సౌభాగ్యం, మానవుని మహద్భాగ్యం. దేవదేవునితో స్నేహసంబంధమే "సఖ్యము" అనబడును. నవ్వులా తెల్లనిది, వెన్నలా మెత్తనిది, వెన్నెలలా చల్లనిది "సఖ్యభక్తి". భగవంతునితో సఖ్యమా! ఆహా! అదొక మహద్భాగ్యం. పరమాత్మతో స్నేహం భక్తునిలో పరమాత్మ లక్షణాలను పెంపొందిస్తుంది.

శ్రీ సుందర చైతన్యానందులవారు స్నేహశీలి. భగవంతునితో వారి స్నేహానుబంధం ఎదవిరబూచిన ప్రేమానుబంధం.

9. ఆత్మ నివేదనము

కర్తృత్వమును విడిచిపెట్టి, సర్వస్వమును విసర్జించి, భగవంతుడే తనకు సర్వస్వమని భావించి, అతనికి సంపూర్ణముగ శరణు జొచ్చుటయే "ఆత్మనివేదనము" అనబడును. భగవంతుడే రక్షకుడు. మార్గ నిర్దేశకుడు. శరణాగత వత్సలుడని భావించి, ఆత్మనివేదనము గావించు భక్తులు ప్రాతఃస్మరణీయులు, ఆదర్శమూర్తులు.

శ్రీసుందర చైతన్యానందులవారు తమ "ఆత్మనివేదనము"తో శ్రీకృష్ణ పరమాత్మ అభయమును పొందిన అమృతమూర్తి. భక్తి సామ్రాజ్యాన్ని మనం సంపూర్ణంగా దర్శించాం.

భక్తి వైభవాన్ని తిలకించాం. భక్తి పారవశ్యంతో పులకించాం. నవవిధ భక్తి తత్త్వాన్ని అవగాహన చేసుకొన్నాం.

"యద్య దాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః పెద్దల మార్గమే అందరికీ అనుసరణీయమని గీతాచార్యుని ఉద్బోధ. శ్రీ గురుదేవుల మార్గమే, మనకు అభిలషణీయము. ఆచరణీయము. అనుసరణీయము.

చైతన్య భాగవత ప్రశస్తి

తెన్నేటి సూర్యనారాయణ శాస్త్రి, గజపతి నగరం

శ్రీశుకాః శుకతాతాశ్చ విష్ణుతాతాశ్చ మాధవాః
భవతాం వాక్యమందారై రర్చితా నాస్తి సంశయః ॥

శ్రీ శుకబ్రహ్మ, వ్యాస భగవానులు, విష్ణుదేవుడు, మాధవుడు, స్వామీ! మీ మహనీయ వాక్య మందారములతో చక్కగ పూజింపబడినా రనుటలో సందేహములేదు.

శారదారాధితా నూనం వ్యాస గంగా సుసాధితా ।
తేన ధన్యోసి సన్యాసిన్ వయం తుష్టా స్తథా తథా ॥

చదువుల తల్లి శారదమ్మ మీచే చక్కగా ఆరాధింపబడినది. పావన గంగా సదృశమైన వ్యాసవాణి మీచే అలంకరింపబడింది. మీరు ధన్యాత్ములైనారు. మేముకూడా సంతృప్తులమైనాము.

భవతామస్తు సౌభాగ్యం శివసత్యార్థ సుందరాత్
శ్రీకృష్ణార్థ కథాతత్వాత్ అస్మాకం చ కృతార్థతా ॥

శివ సత్యార్థ సుందర కారణముచే, కృష్ణార్థకథా తత్త్వముచే మీకు సౌభాగ్య సంపద కలుగుగాక! మేము కృతార్థుల మయ్యెదము గాక!

జోహారు!

సాహిత్య కళాసాగర
డా॥ వక్కలంక లక్ష్మీపతిరావు ఎమ్.ఎ.పి.హెచ్.డి.,
అమలాపురం.

తెల తెల్లని చిరునవ్వుల నలనల్లని ఓ స్వామీ!
ధన్యత మా! సుందర చైతన్యానంద స్వామీ!
ఒక వివేకానందు డొకక్రీ స్తొక్క కృష్ణుడు ఒక్కరూపై
నీవయైనావని తలంతురు నిన్నెఱింగిన భక్త జనములు
కృష్టమస్ పర్వమున పుట్టిన విశ్వమోహన కృష్ణరూపా!
జలద గంభీర స్వనా! నిర్దళిత పాపా! శమిత తాపా!
కిల్బిష హత లోకమునకు గీతాచార్యుడవు నీవు!
వాణీ మృదు వీణా నిక్వాణల సద్గళుడ వీవు!
సంస్కృతాంధ్రాంగ్ల సాహిత్య వేదాంతాబ్ధి
నాపోశనము పట్టినట్టి జ్ఞానివి నీవు!
పదియునైదవ యేట పడసినావట తల్లి
కడనుండి ఆధ్యాత్మిక స్ఫూర్తి అయ్యారె!
విద్యార్థి దశయందె ఉపనిష చ్ఛాస్త్రములు
కరతలామలకములు కావించుకొన్నావు!
శంకరాద్వైత భాష్యము సులభమొనరించి
గ్రంథ దానము చేసి జ్ఞాన మందింతువట!
బ్రతుకెల్ల పరులసేవకె అంకితముచేయు
బ్రహ్మచారి ప్రభూ! స్వామీజీ! జోహారు!
ఈ గౌతమీ తీర మేమి పుణ్యముచేసె
నీ పాదముద్రలను నిలుపు నెదపై సదా!
ఎద యెదలో వేణువూది యెదలు గోపికలుగ చేసి
ఎటకో పోయెదు స్వామీ! ఎద ఎదలో నిలుచు స్వామీ!
తెలతెల్లని చిరునవ్వుల నలనల్లని ఓ స్వామీ!
ధన్యత మా! సుందర చైతన్యానంద స్వామీ!



పిలుపు

- శ్రీ స్వామి సుందర చైతన్యానంద

చైతన్య ప్రేమ బంధువులారా!

ఓం నమో భగవతే వాసుదేవాయ.

ప్రాపంచిక జీవనము హర్ష శోకాల వెలుగు నీడలు. విలువైన జీవితాన్ని అసత్యాలతో, హింసలతో, గాలి కబుర్లతో వృథా చేసుకోకు.

నీకు మనసుంది. కాని విచక్షణే కొరతగా వుంది. తినినపుడే తీపి తెలుస్తుంది. దైవత్వాన్ని ఉన్నదున్నట్లు దర్శించాలి; అనుభవించాలి.

మహర్షుల బిడ్డలారా!

విశ్వసించండి. చిరకాలం వర్ధిల్లండి. ఆలోచిద్దాం కానివ్వండి. భావిద్దాం పదండి. కరిగిపోదాం కదలండి.

రండి. ప్రేమపూర్ణమైన జలాశయం నుండి విరజిమ్మబడే కన్నీటి తుషార బిందువులలో మన దేహాలను తడుపుదాం. భగవత్ప్రేమలో మన హృదయాలు కరగనీ. మన నేత్రాలు వర్షించనీ. ఇదే నేను పదే పదే పలుకుతున్నాను.

నా మాట నమ్మండి. నన్ను తప్పు పట్టకండి. కరడు గట్టిన హృదయాలు నన్ను అర్థం చేసుకోలేకపోవచ్చు. కాని, నా పలుకులు పరిపూర్ణతను సంతరించుకుంటాయి.

నాది మహర్షుల అమర సందేశం. నా రాతలపై మహర్షుల ముద్ర లుంటాయి.

నేను పట్టు వదలను. బెట్టు పోగొట్టుకోను. నేలపై, నిధులపై నాకు వాంఛ లేదు. నేను మీతోనే ఉంటాను. నా ప్రేమతో మిమ్మల్ని నింపుతాను. పరమాత్మ నాపై కురిపించిన ఆశీస్సులను అందరూ అందుకోవాలి. పదింతలై పలుకు నాదమే నా ప్రేమ.

వెలుగు మీలో ఉంది. ప్రకాశవంతమైన కరదీపికను చేతియందిడుకొని చీకటి కూపంలో పడుతారా! ఏది ఏమైనా, నా వారి దయనీయ ఆక్రందనలను నేను భరించలేను.

ఇదిసరియైన సమయం. కలిసొచ్చిన కాలం. పరిపక్వమైన ఘడియ. రండి! నేను ఆశిస్తున్న విధంగా కదలిరండి. వాడైన మార్గంలో నడిచే మీలో నేనూ ఒకణ్ణి. శ్యామ సుందరుడు సత్యరూపుడై వచ్చి దర్శనమిచ్చే సమయమిది. ప్రయత్నిస్తే ఫలితాలను అందుకుంటాం, ఆశించండి....ప్రతిస్పందించండి. కరిగిపొండి.

ప్రజలను ప్రేమించండి. ప్రపంచాన్ని ప్రేమించండి. కానీ వారిని నమ్మకండి. విషయవాస నాభిలాషులైన మానవులు లోపల చీకట్లను నింపుకొని పైకి వెన్నెలలు కురిపిస్తారు. మనసును పరమాత్మలో నిలిపేయ్. నీవు అనుకున్న క్షణం కన్నా ముందే ఆయన నిన్ను అనుగ్రహిస్తాడు.

స్నేహితులారా! మిమ్మల్ని గూర్చి మీరు ఎక్కువగా ఊహించుకోకండి. ఎవరిమీద క్రోధాన్ని ప్రదర్శించకండి. మాలిన్యములను ముట్టకండి. గాయపరచకండి. బాధ పెట్టకండి. సత్యరూపులై శోభించండి. ధ్యానించి ద్రవించండి.

సంకుచిత మతాల ప్రతిపాదనలను, విచిత్ర ఆధునిక మార్గాలను విశ్వసించకండి. మూర్ఖత్వాలను, మౌఢ్యాలను త్యజించండి.

జీవబ్రహ్మైక్యమే మన లక్ష్యం. **"తత్త్వమసి"** అనే ఒక మహావాక్యాన్ని నేను గుర్తుచేస్తున్నాను. ఇదే అనాదిగా పూర్వీకులైన మన మహర్షులను ప్రభావితం చేసింది. మనం కూడా దానినే అనుసరిద్దాం.

ఏష పన్థా మహర్షీణాం ఫలాన్యా హరతాం వనే

"అరణ్యాల్లో మహర్షులు ఫలసేకరణ చేస్తూ ఈ మార్గాన్నే అనుసరించారు." భవిష్యద్దార్శనికులు, మహాకవులు అయిన వ్యాస వాల్మీకాదుల కంఠాలలో మారు మ్రోగినది ఇదే. నైమిశారణ్య వాటికలలో, మహోన్నత హిమాలయ పర్వత సానువులలో, పావన గంగానదీ తీరాలలో దేదీప్యమానమైన భారత ఆర్ష ధర్మానికి పూలహారాలు సమర్పించిన ప్రాచీన ఋషుల అమృత సందేశమిదే.

అంతటా నిండిన చైతన్యంగా నిన్ను నీవు చూసుకో. ఇదే నా బోధలలోని పరాకాష్ఠ. హిందూ ధర్మ పునర్వైభవప్రాప్తికి చలన మొచ్చింది. సనాతన ధర్మకేతనాన్ని నేను ఎగురవేసేందుకే ఉన్నాను. అనుమానాలను, అసూయలను, లోభాలను, భేదాలను దూరంగా తరిమి విజయ పథంలో సాగే నూతనో త్తేజమైన సేవకు నేను రాజమార్గాన్ని నిర్మిస్తున్నాను.

మనకు నాయకుడు శ్రీకృష్ణుడే.

అతడు నడిపించిన చోటికి మెల్లగా కదలిపోండి. మనం ఆయన చేతిలో పరికరాలు మాత్రమే. మనల్ని రక్షించేందుకు ఆయన దివ్యశక్తి కర్మరంగంలో నిలిచిఉంది. వినమ్రులై లొంగిపొండి. మనకున్న ఒకే ఒక ఆధారము మన శ్యామసుందరుడు.

అతి త్వరలో ఆయన కటాక్ష వీక్షణాల కాంతిపథంలో మనం పయనిస్తాం.

ముందుకు వచ్చేవారు రండి. అయితే, ప్రేమతో రావాలి. ఆయన గుణానుకీర్తనములో మన నోళ్ళు ఊరాలి. నాలుకలు కరిగిపోవాలి.

ఆలస్యాన్ని ఒక క్షణం కూడా నేను భరించలేను. "తరువాత" అనే మాటను నా చెవి అంగీకరించదు.

నేలను నిద్రించనీ. పర్వతాలను పవ్వళించనీ. కల్లోల కడలి కునుకుతీయనీ. ప్రపంచంలో ఇతరములు ఎన్నైనా ముసుగు వేసుకోనీ. నేను మాత్రం నిద్రించను. అందమైన నా ఆధ్యాత్మిక సభలలో కదిలాడే అందరికీ వెలుగునూ, ఆనందాన్నీ పంచి ఇవ్వాలి అనేదే నా కోరిక. ఇది నా ఆశ .... ఇది నా ఆశయం. ప్రపంచం ఏదైనా పలవరించనీ. నా ప్రేమ హద్దుమీరి ఉప్పొంగిపోతోంది. రండి! కదలిరండి! ప్రేమలో కరిగిపోండి. ద్రవించండి. ధ్యానించండి.

నీ గురువు నిర్దేశించిన మార్గంలో సాధనను సాగించు. ఇతరులవలె నీవు బాధలను అనుభవించ పనిలేదు. సందేహాలు ఇకలేవు. నేను మీతో ఉంటాను. మీతో ఎప్పుడూ ఉంటాను.

మహోత్కృష్టమైన ఓ దివ్య తేజమా! జోహార్లు.

మహోన్నతమైన ఓ దివ్య కారుణ్యమా! జోహార్లు.

మీ నాల్కలపై సదా అతని నామము, మీ హృదయాలలో సదా అతని రూపము నడిచేలా, నిలిచేలా మీ మనస్సులలో చెదరని భక్తిని నింపమని, చివరగా ఆయన దయకు, ఆనందానికి పాత్రులయ్యేలా ఆశీర్వదించమని నేను పరమాత్మను ప్రార్థిస్తున్నాను.

ఓం తత్ సత్

With Best Compliments From

100 % PURE

ZERO BACTERIA

100 % SAFE

Always use

For all ages

SUJAL INDUSTRIES

Mfrs. & Suppliers of Mineral Water & D.M. Water

1-7-87, Marutinagar Road, Chaitanyapuri, **Hyderabad.**

Tel: (O) 4042825 (F) 4042805.

Solver of the Greatest Human Problem

R. Radha Krishnaiah, B.A., B.Ed.,

(Swamiji's High School Teacher)

Ananda or happiness has for ever been the prime aim of every human being. All our activities are directed towards the attainment of unalloyed happiness in life. But deluded as we are, we hope to get it from objects. We vainly search for it outside. Our quests end in disappointments only. We are ignorant of the vital fact that the real lasting happiness lies within man. Ananda is in Antara Atman. The very nature of Atman is pure Ananda. We fail to perceive this because our minds are completely externalised. As long the mind oscillates so long as this true Ananda or eternal bliss cannot be realised, enjoyed and experienced. To control the vibrating mind is the greatest problem of mankind.

Sri Swami Sundara Chaitanyananda says; **"REFLECT, REALISE, RADIATE"**. We have to do reflection of what we have heard. If we do Sravana once we must do Manana ten times and a hundred times Nididhyasana. Then only we can realise the Truth. After realisation of the Truth we should disseminate the spiritual knowledge and radiate joy and bliss.

Recite the Gita. Repeat Vishnu Sahasra Nama. Remember Sri Krishna always. This is the easiest, safest and surest way to God-realisation. This is the best Sadhana Marga that was promulgated by Sri Sankara. Sri Swami Sundara Chaitanyananda is a faithful follower of the holy path. He spreads the message of the Gita. He has given his beautiful Nama Ratna Malika (Commentary on Vishnu Sahasra Nama) to the devotee world. He has built a beautiful shrine of Lord Krishna. The blessed Lord stands with his compassionate looks. Thus the modern Swami spreads the message of the seers of yore in a pleasant way suitable to the modern man. The Swamiji has written several books in Telugu and English on various aspects of Sanatana Dharma.

Thousands of aspirants benefit by their study. In Nama Ratna Malika the Swamiji writes: *"My mind craved to read it (Vishnu Sahasra Nama). I liked it even in my boyhood. I remembered and remembered its glory. I recited the Stotra for several years. The showers of the recitation of the Stotra fell on the fertile tablet of my tender heart and there sprouted the plants of understanding and I was induced and impelled to spread the thoughtful divine blossoms collected by me on the holy path trodden by the devotees of the beautiful azured Lord, Syama Sundara. I wrote a succint commentary in Telugu.*

"Not for the mere pleasure of writing the book did I do it but for the enjoyment of the feeling of ecstatic bliss. I wanted to melt my little self in His tender and blue effulgent light. The work is completed but His worship continues for ever". From this we understand how noble the aspiration of the Swamiji is. He has nicely chosen the easiest and the safest path.

The extrovert mind turns inward if it recites Gita daily, if it repeats the thousand names of the Lord with faith and devotion and if it meditates on His beautiful form incessantly. This best path is being advocated by the Swamiji. Hence the Swamiji is solving the greatest problem of man in his inimitable way.

సద్గురు-పరమపూజ్య

శ్రీ సుందర చైతన్యానంద స్వాముల వారి

కీర్తి మూర్తికి

వాక్సుమాంజలి

కళాప్రపూర్ణ
మరుపూరు కోదండ రామిరెడ్డి
నెల్లూరు

శ్రీ సుందర చైతన్యానంద స్వాములవారు భారతీయ సనాతన ధర్మాన్ని మానవాళికి గరపి, ఆధ్యాత్మిక సామ్రాజ్య స్థాపనకు శంఖారావం పూరించి దివ్య సందేశాన్ని ప్రకటించారు. నిర్విరామంగా హిందూధర్మ ప్రచారం సాగిస్తున్నారు.

స్వామీజీ ఒక వ్యక్తి కాదు. ఒక మహోద్యమం. తపశ్శక్తితో, హిందూ ధర్మ పునర్వికసనానికి అలుపు ఎరుగని కార్య దీక్షతో, తమ నామంలో ఉన్న చైతన్యానందాన్ని ఆంధ్రావళి అనుభవింప జేస్తున్నారు. ఇది వారిలో ఒక విభూతి. శ్రీవారు ఒక శక్తి ఉత్పాదకత యంత్రంవలె ఓ తేజస్సును పుట్టించి ప్రసరింప జేస్తున్నారు. భక్తావళికి ఒక సౌజన్యమూర్తియై. తమ చిరునవ్వు వెన్నెలలో ఆత్మ జ్ఞానం ఉపదేశిస్తున్నారు.

ఇది ఆంధ్రుల భాగ్యం. వైదిక మతము అవలంబించిన దేవభాషను వదలి, దేశ భాషలో మతం చెప్పి పండిత పామరులకు అలసులు లేని దార్శనిక మధువును రుచి చూపిస్తున్నారు.

అవతారమూర్తి శ్రీరామకృష్ణ పరమహంస, ఆయన శిష్యుడు, కారణ జన్ముడయిన శ్రీవివేకానందస్వామి. ఆంగ్లేయ వాసనా బద్ధులయిన వారిని, వివిధ దేశ భాషా ప్రాంతాల వారిని ఈ శతాబ్దంలో మేల్కొలిపినారు. జాగృతమయిన ఆంధ్రజాతికి గోదావరీ తీర సుందర చైతన్యాశ్రమం ఇంకొక ఆధ్యాత్మిక కేంద్రమయినది. ధవళేశ్వర ఆశ్రమం ఒక మహా వటవృక్షం వలె శాఖోపశాఖలై తెలుగు నేలలో ఊడలు దింపుకుంటూ పరచుకొని పోతున్నది. ఇది సిద్ధివలన ఏర్పడిన ప్రసిద్ధి.

శ్రీ స్వామి వారిది మోడుల చిగురింపజేసే వక్తృత్వము. వారు బహు భాషాకోవిదులు; మదికెక్కి నాటుకొని పోయేటట్లుగా క్లిష్ట వేదాంత విషయాలను ఒక సెలయేటి గానం వలె గంభీర సుస్వనంతో చెప్పగలిగిన వక్త వీరు. హిందూ ధర్మనిరతి, భక్తి మార్గము, ఆధ్యాత్మిక చింతనము వీరి ప్రచారం వల్ల పెరిగిపోతున్నది.

నేడు, తాము హిందువులమని చెప్పుకోను సిగ్గుపడుతున్న కపట దేశభక్తులకు గుణపాఠం నేర్పుతూ, శ్రీవారి ప్రచారం నవ్య చైతన్యాన్ని కలిగిస్తున్నది. ఆ దివ్యవాణిని వినే దానికి ప్రజలు వేనకు వేలుగా సభలలో గుమి కూడుతున్నారు.

ఒక ప్రక్క సంచారాలలో దివ్య సందేశ ప్రచారం గావిస్తూనే, స్వామి మహరాజ్ ఆధ్యాత్మిక జ్యోతులయిన గ్రంథాలను తెలుగులో వ్రాసి తెలుగు జాతికి ఆధ్యాత్మిక భిక్ష పెడుతున్నారు. ఈ తీరిక, ఓపిక ఆత్మశక్తి పుట్టించినవే కాని అన్యాలు కావు. స్వామి వారి ఇంగ్లీషు, తెనుగు హస్తాక్షరాలు ఆణిముత్యాల వంటివి. ఈ రెండు భాషలలో కమ్మటి కవిత్వం చెప్పుచున్నారు. ఉపన్యాసాలు గాలికి పోతవి కాబట్టి, వాటికి నిలకడ కల్పించను "గిరిధారి" అను పత్రికను సాధకుల చేతులలో పెడుతున్నారు.

లోక సంగ్రహార్థం, నిష్కామ బుద్ధితో భగవద్గీత గ్రంథ మహిమోపేత సందేశాన్ని ప్రతి ఆంధ్రుని చెవిన వేసి జనింపజేసి ముక్తి మార్గాన నడిచేటట్లు చేయను చైతన్యానంద స్వామి ఒక చైతన్య ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఇది గట్టి ఫలితాన్ని ఇవ్వగలదు. భగవద్గీతను స్వామీజీయే స్వయంగా వ్రాసి ఒక కోటి ప్రతులు ముద్రించి తెలుగునాట ఇంటింట దీపమై ఎరుక వెలుగును ప్రసరింప చేయాలని సంకల్పించినారు. మహిమోపేతుల సంకల్పాలు ఫలించక పోతవా? ఇదియే జన జాగృతికి ప్రధాన కార్యాచరణ విధానం. ఈ 200 పేజీల గ్రంథాన్ని 25 రూపాయలకు ఇస్తూ ఆంధ్రులను చదివింప జేస్తున్నారు. పుస్తకరూపం, అచ్చు, విషయానికి తగినట్లు ముచ్చటగా నున్నవి. ఇది ఉపనిషత్తుల శాశ్వత వేదాంత క్షీర స్రోతస్విని.

శ్రీ స్వామీజీ గీతా యజ్ఞాలను దేశం నలుమూలలా అనేక పట్టణాలలో జరిపి, గీతా సందేశాన్ని విప్పి చెప్పి సర్వుల హృదయ క్షేత్రాలలో భక్తి బీజా వాసం గావించినాడు. వీరి వాగ్జృంభణం శ్రోతలను తన్మయులను చేస్తున్నది. మరల మరల వినవలెనని ఉవ్విళ్ళూరుతున్నారు. సుందర సత్సంగాలను ప్రతి పట్టణంలో నెలకొల్పి వాతావరణాన్ని భక్తి మయం చేయాలని స్వాములవారి సత్సంకల్పం. ఇది ఒక కార్యాచరణ విధానం. ఇవే స్వాములవారి ఉద్యమానికి స్థానిక ఆచార్య పీఠాలు. ఇది ప్రజలకు ఒక మహోపకారం. ఇట్టి పనులన్ని స్వాములవారు ఒంటిచేతిమీదుగా చేస్తున్నారంటే పరమఋషుల ఆశీర్వాదము ఆంధ్రుల పుణ్య పరిపాకం.

స్వాములవారి సౌజన్య వీక్షణ ఛాయల ననుభవించినవారు వారి ప్రసాదమును, ఆదరమును మరువలేరు. ఆనందింప జేయుగలరు. రానున్న శతాబ్దం హిందువులకు ధార్మిక శుభోదయం కాగలదు.

సుందర మణిహారం

డా॥ధూళిపాళ మహాదేవమణి
ఎమ్.ఎ.(తె), ఎమ్.ఎ.(సం.)పి.హెచ్.డి.,
రీడర్ ఇన్ తెలుగు
ఎ.వై.యస్.కళాశాల, రాజమండ్రి

యేనోద్భోధిత వైష్ణవేన భగవాన్ వ్యాస స్సదా స్మర్యతే
యస్మాద్రామ కథామృతేన సుమహాన్ వాల్మీకి రాక్షిప్యతే
యచ్ఛాస్త్రాంబుధి లంఘనేన మహతా సామీరి రౌపమ్యతే
తం శ్రీ సుందర చేతనాత్మక విభుం వందే కవీనాం కవిమ్ 1

జన్మించిన ప్రతి మానవుడూ ఋణత్రయంలో ఒకటైన ఋషి ఋణం తప్పక తీర్చుకోవాలి. అందుకోసం ఆర్ష సారస్వతాన్ని ఉపాసించాలి. లేదా ఆ సారస్వతాన్ని ఔపోసన పట్టిన మహామహుల నుండి ఉపదేశ సారాన్ని గ్రహించాలి. అందుకోసం మనకు లభించిన జ్ఞాన చింతామణే శ్రీశ్రీశ్రీ స్వామి సుందర చైతన్య. మనం చేసుకొన్న అదృష్టం శ్రీ స్వామివారికి సమ కాలీనులుగా పుట్టడం. పామరులకి సహితం ఆకర్షకంగా ఉండేలా శ్రీ స్వామి ఆధ్యాత్మిక తత్త్వాన్ని మనకి ప్రసంగాల రూపంగా, గ్రంథరాజాల రూపంగా, జ్ఞాన ప్రసాదంగా పంచి పెడుతున్నారు.

మనకు భగవాన్ వ్యాస మహర్షి ఎలా ఉంటారో తెలియదు. అక్కర లేదు కూడా. శ్రీ స్వామి సుందర చైతన్య విష్ణుతత్త్వాన్ని బోధించడంలో సాక్షాత్తు వ్యాసమహర్షే. స్వామివారి బోధ వ్యాస మహర్షిని స్మరణకి తెస్తుంది. "వేత్తి విద్యామవిద్యాంచ" అన్నది భగవల్లక్షణం. ఏది జ్ఞానమో! ఏది అజ్ఞానమో! తెలియడం అన్న మాట. అందుకే మహర్షి వ్యాసుడు భగవానుడైతే మనస్వామీ అంతే.

ఇంక ధ్యానంలో రసవల్లోకాన్ని దర్శించే ఋషే కవి. తాను ఎంత పవిత్రంగా, ఎంత రసవంతంగా దర్శిస్తాడో అంత పవిత్రం గానూ, అంత రసమయంగానూ సాహితీ వారసులికి పరమార్థాన్ని అందిస్తాడు. అందులో కవికోకిల ఆదికవి వాల్మీకి ఒకరు. వారి దర్శన లబ్ధమైన రామాయణ సుధని మనం అంతా ఆస్వాదిస్తున్నాం. స్వామి వారి రామాయణ ప్రవచనం వింటే మన కోసం ఆ కవి కోకిల చైతన్య రూపాన్ని ధరించి మళ్లీ అవతరించారా! అనిపిస్తుంది.

వేద వేదాంత శాస్త్రాల్ని చదివి, అర్థం చేసుకోవడమే చాలా కష్టం. అర్థం చేసుకొన్నా ఆ తీక్ష్ణసారాన్ని నవనీత రూపంగా ఉపదేశించడం మరీ కష్టం. అటువంటి వారే సర్వశాస్త్ర పారంగతులు. సుందరుడైన హనుమత్ స్వామి శతయోజన సముద్రాన్ని, గోష్పదీకృతంగా దాటి ఎలా కృతకృత్యుడయ్యాడో, మన సుందర చైతన్య స్వామి శాస్త్ర సముద్రాన్ని అవలీలగా దాటి తరించి, జిజ్ఞాసువుల్ని ఉద్ధరిస్తున్న మహామనీషి. అందుకే వీరు జ్ఞాన బ్రహ్మ అయిన హనుమ వంటివారు. కవి తన ఉదాత్త రమణీయ వర్ణనా నైపుణ్యం చేత, పాఠకుల్ని ఆహ్లాదపరుస్తాడు. అట్టి పరమ రమణీయ మార్గంలో మన స్వామి కవులకే కవిగా ప్రతిష్ఠింపబడ్డారు. ఆ విధంగా భక్తులకు విభుడైన స్వామి సుందర చైతన్యకు నమస్కరిస్తున్నాను.

యస్య జ్ఞాన విభా విరాగ ధిషణా సూర్యాయతే సర్వదా
యస్య ప్రాఢహితప్రరోహి వచనం చంద్రాయతే సర్వథా
యే నాకృష్ట కవీంద్ర సూరి వితతి ర్భూషాయతే శర్మదా
తం శ్రీ సుందర చేతనాత్మక విభుం వందే బుధానాం బుధమ్ 2

జ్ఞానాదేవ కైవల్యం అని శాస్త్ర వచనం. ఎవరికైనా పరమాత్మ జ్ఞానం సిద్ధించిన తరువాతే మోక్షం వస్తుంది. ఆ జ్ఞాన సిద్ధి ఒక దివ్య తేజః పుంజమై, ఆ సిద్ధుని మూర్తిలో ప్రతిఫలిస్తుంది. శ్రీ సుందర చైతన్య స్వామి అటువంటి జ్ఞాన తేజః పుంజంతో, వైరాగ్య శేముషితో అచ్చు సూర్యునిలా ప్రభాసిస్తారు.

దుర్నిరీక్ష్యమైన తేజః పుంజం ఉంటే, భక్తు లెవ్వరూ చూడలేరు. దగ్గరకు వెళ్ళలేరు కూడా. కానీ శ్రీ స్వామి

సూర్యాయతమైన జ్ఞాన తేజస్సుని, చంద్రుని చల్లని వెన్నెలలా మార్చి భక్తులకు హితమూ, పథ్యమూ అయిన మార్గాన్ని ఉపదేశిస్తున్నారు. ఆ విధంగా 'స్వామి' రూపులో సూర్యుడైతే, మాటలో చంద్రుడన్న మాట. అందుకే కవిపండితుల్ని వారు ఆకర్షింప గలుగుతున్నారు. కవి పండితులు తమ సహృదయ సమర్పణలో, స్వామిని సుఖకరమైన అలంకారాలుగా భూషిస్తున్నారు. అట్టి బుధులకే బుధుడైన స్వామిని నమస్కరిస్తున్నాను.

యస్మిన్ వక్తరి గుహ్యధర్మవితతి స్సంవేద్యతే పూజ్యతే

యస్మిన్ దష్టరి వేదవేద్య విషయస్సందిశ్యతే దృశ్యతే

యస్మిన్ గోప్తరి భక్త ముక్తనిచయ స్సంత్రాయతే ధార్యతే

తం శ్రీ సుందర చేతనాత్మక విభుం వందే యతీనాం యతిమ్3

విషయం ఎంతగొప్పదైనా వక్తకి సామర్థ్యం లేకపోతే రసరమ్యంగా ఆకట్టుకోదు. సమర్థుడైన వక్త ఏంచెప్పినా ఆచరణాదర్శంగా, అనురంజన సుందరంగా, నాన్యతో వేద్యంగా వస్తువుమూల్యాన్ని పెంచి చెప్ప గలుగుతాడు. శ్రీ సుందర చైతన్య స్వామి, వక్తలలో మహావక్త. వారి వక్తృత్వంలో ధర్మ సూక్ష్మాలన్నీ సామాన్యులు కూడా అందుకో గలుగుతారు. అంతే కాదు, వారిచేత ఆ ధర్మాలు సేవింపబడేలా చెప్పడం స్వామి సామర్థ్యం.

ఇంక వేదాల వల్ల మాత్రమే తెలియదగిన గహనాతి గహన విషయాలు స్వామి తమ అనుభవంలో, అనుదిన సంధానంలో దర్శిస్తూ మనకి ఉపదేశిస్తారు. మనచే దర్శింప జేస్తారు. ఇది ఒక మహా ఋషికి మాత్రమే సాధ్యం అవుతుంది. పరమాత్మ తత్త్వాన్ని దర్శింపగల ఆ ఋషి, అద్వైతసిద్ధాంతంలో సాక్షాత్తూ పరమాత్మే. ఆ పరమాత్మ నిజమైన తన భక్తుల్ని కంటికి రెప్పలా కాపాడుకొంటాడు. తన గాథలకి అలంకరించు కొంటాడు. శ్రీ స్వామి చేసే పనీ అదే. ముత్యాల వంటి తమ ఆశ్రిత భక్తుల్ని నిత్యమూ తత్త్వోపదేశ మార్గంలో, అసత్తునుండి రక్షిస్తూ ఉంటారు. వివేక ప్రసారంతో వారి నుద్ధరించి ధరిస్తూ ఉంటారు. ఇది ఇంద్రియ నియమనం చేయగల ఒక మహా యతీశ్వరునికి మాత్రమే వశం అవుతుంది. శ్రీ స్వామి సుందర చైతన్య యతీశ్వరులకే యతీశ్వరుడు. అట్టి స్వామిని నమస్కరిస్తున్నాను.

అద్వైతామల వారి వర్ధిత సుధీ శాఖోపశాఖా తరు

చ్ఛాయాకర్షిత భక్తబృంద నిగమాంత జ్ఞాన సంధాయకం

కాంస్యప్రాంచదనూన కంఠసుషమా నిస్తంద్ర మంద్రస్వర

ప్రేంఖత్ శ్రోతృశిఖావళిం, నరవరం, వందే గురూణాం గురుమ్ 4

సుదూర గమ్యంగల బాటసారులు, తమ ప్రయాణం మధ్యలో చక్కని చిక్కని మహా వృక్షం కనపడితే, దాని ఛాయలో హాయిగా సేదతీరి విశ్రాంతి తీసుకొంటారు. భగవాన్ సుందర చైతన్య గొప్ప ఛాయను ఈయగల విశ్వవ్యాప్తమైన ఒక మహావృక్షం. ఈ వృక్షం జీవాత్మా పరమాత్మా ఒక్కటే అన్న అద్వైత జ్ఞానమనే స్వచ్ఛమైన జలంతో వర్ధిల్లింది. సంస్కారవంతమైన పాండిత్యమనే కొమ్మలూ, రెమ్మలతో విస్తరిల్లింది. అందుకే ఆశ్రితుల్ని ఆహ్లాద పరచి, ఆనందాన్ని ఈయగల చల్లని నీడ కలిగి ఉంది. ఆ నీడలో విశ్రాంతికి వెళ్ళే బాటసారులే భక్తాగ్రేసరులు. వారికి వేదాంత జ్ఞానం అనే హృదయస్పర్శి, ఆనంద ఆహ్లాదాల్ని పంచిపెట్టే మహా చైతన్య వృక్షమే శ్రీ సుందర చైతన్య.

స్వామి వారిది కంచు కంఠం. మంద్రగంభీర స్వరం. విన్నంత మాత్రాన్నే భక్తుల్ని పరవశం చెయ్యగల మంజుశింజానం అది. ఆ మనోహారి మంద్ర శ్రవణంతో, భక్తబృందం పారవశ్యాన్ని పొంది, ఆ వైవశ్యంలో తమ శిరస్సుల్ని నాగుపాములా అటూ ఇటూ ఊపుతూ వింటారు. వారి గళ నినద మాధుర్యాన్ని విని, తల ఊపని భక్తు లెవరూ ఉండరు. అందుకే శ్రీ స్వామి నరశ్రేష్ఠులు. అజ్ఞానాంధకారాన్ని ఇట్టే పోగొట్టగల గురువులకే గురువు శ్రీ స్వామి. అట్టి శ్రీశ్రీశ్రీ సుందర చైతన్య స్వామిని ఈ సుందర మణిహార సమర్పణతో నమస్కరిస్తున్నాను.

భక్తులైన మీరూ, ఈ శ్లోకాలతో స్వామిని నిత్యం ధ్యానిస్తూ ఈ చైతన్య చిదానంద స్వరూపాన్ని, ఈ రత్నోపచారంతో నమస్కరించి, తరించండి.

ఇది కృష్ణ కథ.

ముద్దుల గోపాలుని, వెన్నముద్దల గోపాలుని మంగళ మనోహర గాథ.

బ్రతుకులను భవ్యంగా, దివ్యంగా మార్చే అమృతమయ గాథ. ఆనందమయ బోధ.

భవరోగానికి భవ్యమైన ఔషధము.

భావ దారిద్ర్య నిర్మూలనకు దివ్యమైన ఐశ్వర్యము.

కనుకనే, అది అమృతము. శ్రీ కృష్ణ కథామృతము.

భావాలు హృదయానందము నిస్తాయి.

చిత్రములు నయనానందమును ప్రసాదిస్తాయి.

చూస్తూ చదవండి.

చదువుతూ చూడండి.

ఎంత చూచినా తనివి తీరని రూపం

ఎంత చదివినా ఎప్పటి కప్పడే అపురూపం.

అదే అరూప చైతన్యము యొక్క స్వరూప వైభవం

అనంత చైతన్యము యొక్క వైభవ స్వరూపం